ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 25 నవంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 198 | పేజీలు: 12 | వెల: రూ.5
RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ ఋతువు , సూర్యోదయం : 06:21 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఏపీకి మరో అల్పపీడనం ఎఫెక్ట్..

**పలు జిల్లాల్లో భీకర గాలులు, భారీ వర్షాలు**

ఏపీకి మరో వర్ష సూచనతో పాటు, భీకర గాలుల ఎఫెక్ట్ కూడా ఉన్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీనితో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే భీకర గాలుల సమయంలో గృహాలకే పరిమితం కావడం మంచిదని వాతావరణ కేంద్రం అధికారులు సూచించారు.
తూర్పు భూమధ్య రేఖ హిందూ మహాసముద్రం, దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంపై నిన్న

మిగతా 2లో..

## రుద్రంగిలోకి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు

**ఉత్తర్వులు జారీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి**

మారుమూల ప్రాంతం, విప్లవాల ఖిల్లా అయినటువంటి రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేసిన రేవంత్ రెడ్డి. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి సర్కారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా

మిగతా 2లో..

# ఎవరికి దక్కేనో..!?

## మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ఎవరు?

## బీజేపీ, ఎన్సీపీ, శివసేనల్లో ఏ పార్టీకి దక్కుతుంది

## ముఖ్యమంత్రి రేసులో ఉన్న అజిత్ పవార్ !!



మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్ శిందే ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు కూటమి ఆయన్ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించలేదు. ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తే తమ మధ్య గొడవలు రావచ్చని పార్టీల నేతలు ఆందోళన చెంది ఉండవచ్చు. అందుకే ఈ వ్యవహారాన్ని ఎన్నికల తర్వాత తేల్చుకోవాలని భావించి ముందుగా ప్రకటన చేయలేదు. కానీ, ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసింది. ఎన్నికలకు ముందు మహా వికాస్ అఘాడిలో ముఖ్యమంత్రి పదవి మీద చాలా గందరగోళం ఉంది. ఉద్ధవ్ ఠాక్రే స్వయంగా ముఖ్యమంత్రి పదవికి ముందుకు రావడానికి ఆసక్తి చూపించారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. 'మహాయుతి' పెద్ద సంఖ్యలో సీట్లు గెలుచుకోవడంతో ఆ కూటమి ప్రభుత్వమే అక్కడ ఏర్పడనుందని తేలిపోయింది. అయితే, ఇప్పుడు వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న.. ముఖ్యమంత్రి పదవి ఎవరికి ఇస్తారు? అనేదే. కూటమిలోని బీజేపీ, ఎన్సీపీ, శివసేనల్లో ఏ పార్టీకి ఆ పదవి దక్కుతుంది? ఏ నేత ఆ కుర్చీలో కూర్చుంటారనేది ఆసక్తి కలిగిస్తున్న ప్రశ్న. శివసేన నేత ఏక్‌నాథ్ శిందే ఆ పదవిని వదులుకుని అత్యధికంగా 132 సీట్లు గెలిచిన బీజేపీకి చెందిన మాజీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు మద్దతుఇస్తారా? ఒకవేళ ఎక్కువ సీట్లు గెలిచిన బీజేపీకే సీఎం పదవి ఇస్తే ఫడణవీస్‌కే అవకాశం దొరుకుతుందా? లేదంటే కొత్తవారికి చాన్స్ వస్తుందా? కూటమిలోని మరో పార్టీ నేషనలిస్ట్ కాంగ్రెస్ నేత అజిత్ పవార్ కూడా రేసులోకి వస్తారా? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం దొరికితే కొత్త సీఎం ఎవరనే ప్రశ్నకు జవాబు చెప్పడం సులభమవుతుంది.

మిగతా 2లో..

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కేబినెట్ విస్తరణకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుండటంతో దానికంటే ముందే ముహూర్తం ఫిక్స్ కానుంది. ఆ తర్వాతా అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు, కుల గణన సర్వే, మరియు ఆర్ ఓ ఆర్ చట్టంపై చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇప్పటికే అనేక కీలక అంశాలను ఈ సమావేశాల్లో ముందుకు తీసుకురావడానికి సిద్ధమవుతోంది.డిసెంబర్ 7తో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన పదవీకాలంలో ఏడాది పూర్తి చేయనుంది. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# విస్తరణకు కౌంట్ డౌన్ స్టార్ట్

## కేబినెట్ విస్తరణకు ప్రభుత్వం కసరత్తు

## మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వనున్న అధిష్టానం

## యువతకు అధిక అవకాశాలు కల్పించాలని కసరత్తు

## కొందరి శాఖలలలో మార్పు కూడా ఉండే అవకాశం

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం ఈ ప్రక్రియ వేగం పుంజుకోంది. నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి వంటి జిల్లాలకు ప్రస్తుతం కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడం, విస్తరణను మరింత కీలకంగా మారుస్తోంది. ఈ మంత్రివర్గ విస్తరణలో మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, యువతకు అధిక అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక బెర్త్ కచ్చితంగా ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. విస్తరణలో తోడుగా కొన్ని శాఖల మార్పు కూడా ఉండే అవకాశం ఉంది. మొత్తం 6 మంత్రివర్గ స్థానాల కోసం 10 మంది ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. అదిలాబాద్ నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్‌బీ నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావుబీ మహబూబ్ నగర్ మక్తల్ నుండి వాకిటి శ్రీహరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఎస్టీ కోటాలో బాలునాయక్, నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బలమైన ఆశావహులుగా ఉన్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఆసరా పెన్షన్, రైతు భరోసా వంటి పథకాల అమలుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ పథకాలు ప్రజల్లో ప్రభుత్వం పై నమ్మకాన్ని పెంచేందుకు దోహదపడతాయని భావిస్తోంది. ఇదిలా ఉంటే కొండపోచమ్మ సాగర్ సమీపంలోని హరీష్ రావు ఫాం హౌస్ పై విచారణను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ చర్యతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కనుంది. ఇవన్ని రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి . డిసెంబర్ సమావేశాలు, మంత్రివర్గ విస్తరణపై అందరి ఫోకస్ ఉంది.

## ముమ్మరంగా కొనసాగుతోన్న

# కులగణన సర్వే

## జనగాం, ములుగు జిల్లాలలో వంద శాతం సర్వే పూర్తి



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది.. ఈ కులగణన సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వే లో మొత్తం 1,16,41,017 నివాసాలు గుర్తించగా, నిన్నటి వరకు 1,01,40,767 నివాసాలలో సర్వే పూర్తి చేసి 87.1 శాతం సాధించింది. జనగాం, ములుగు జిల్లాలలో ఇప్పటికే వంద శాతం సర్వే పూర్తయింది.

మెదక్, నల్గొండ జిల్లాలో 99.9 శాతంతో పూర్తి కావొస్తుంది. మిగతా 23 జిల్లాలలో జోగులాంబ గద్వాల్, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, ఖమ్మం, నారాయణపేట, మహబూబాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వనపర్తి, సూర్యాపేట, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, నిర్మల్, వరంగల్, సిద్దిపేట 90 శాతం పైగా సర్వే పూర్తయింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హన్మకొండ జిల్లాలో కూడా 80 శాతానికి పైగా సర్వే

మిగతా 12లో..

## అబద్ధాల్లో సీఎం రేవంత్ రెడ్డికి పిహెచ్‌డీ ఇవ్వాలి

**అబద్ధాలు చెప్పి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు**

**తెలంగాణలో ఏమేమి ఎగబెట్టారో మహా ప్రజలకు గుర్తొచ్చింది**

**బీఆర్ఎస్ నేత హరీష్ రావు**

అబద్దాలు చెప్పడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిహెచ్డీ ఇవ్వాలన్నారు బిజెపి నేత సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు. అబద్దాలు చెప్పి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఏమేమి ఎగబెట్టారో అక్కడ ప్రజలకు గుర్తొచ్చిందన్నారు. తెలంగాణ మహారాష్ట్రకు మధ్య వేయ్యి కిలోమీటర్ల సరిహద్దు ఉందని, ఇక్కడ ప్రజలకు ఎగ్గొట్టిన ఆరు గ్యారంటీల మోసాన్ని గ్రహించి మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ను

మిగతా 2లో..



## నాలుగో సారి వాయిదాకు సిద్ధపడుతున్న గ్రూప్ 2 పరీక్ష??

తెలంగాణ గ్రూప్ 2 పరీక్ష నాలుగో సారి వాయిదా దిశగా అడుగు వేసే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. అందుకు కారణం.. సరిగ్గా అదే రోజు మరో కీలక నియామక పరీక్ష ఉండటమే. దీంతో అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. ఒకవేళ టీజీపీఎస్సీ గ్రూప్ 2 వాయిదా వేయకుంటే తమగతేంగానూ అంటూ వాపోతున్నారు.. తెలంగాణ గ్రూప్ 2 పరీక్ష బాలారిష్టాలు దాటుకునేదెప్పుడో అర్థంకాకున్నది. ఇప్పటికే వరుసగా మూడు సార్లు వాయిదా పడిన గ్రూప్ 2 పరీక్ష.. మరోమారు వాయిదాపడే అవకాశం దండిగా

మిగతా 12లో..

## తెలంగాణ విముక్తికి మరో సంకల్ప దీక్ష అవసరం

**60 ఏళ్ల తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర చెరగనిది**

**నవంబర్ 29న తెలంగాణ భవన్‌లో 'దీక్షా దివస్'**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**

కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణను కాంగ్రెస్ చెర



నుంచి విముక్తి చేయడానికి మరోసారి సంకల్ప దీక్ష చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు కేటీఆర్. కేసీఆర్ దీక్షల ప్రాధాన్యత 60 ఏళ్ల తెలంగాణ ఉద్యమంలో మాజీ సీఎం కేసీఆర్ పాత్ర చెరగనిది అని కేటీఆర్ అన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన దీక్ష "కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో" అన్న నినాదంతో దేశ రాజకీయాలను కదిలించిందన్నారు. నాటి ఉద్యమంలో ఎదురైన నిర్బంధాలు ఇప్పుడు మళ్లీ కనిపిస్తున్నాయి. "కేసీఆర్ స్ఫూర్తితో కేంద్ర పార్టీలు వంచినట్లు, మరోసారి అదే స్ఫూర్తితో ఉద్యమం అవసరమైంది" అని కేటీఆర్ వెల్లడించారు. నవంబర్ 29న తెలంగాణ భవన్‌లో 'దీక్షా దివస్' ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. 33 జిల్లాల కేంద్రాల్లో, పార్టీ కార్యాలయాల్లో దీక్ష కార్యక్రమాలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ప్రాంతంలో సీనియర్ నాయకులను ఇన్‌ఛార్జులుగా నియమిస్తున్నామని, వారి అధ్యక్షతన కార్యక్రమం జరగాలన్నారు. నవంబర్ 26న సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9న మేడ్చల్‌లో ఘనంగా తెలంగాణ తల్లికి ప్రణమిల్లు అర్పిస్తామని తెలిపారు. అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు కేటీఆర్. ఈ కార్యక్రమాల్లో కేసీఆర్ స్వయంగా పాల్గొనరని కేటీఆర్ తెలిపారు. ఆయనకు పార్టీ తరఫున కృతజ్ఞతలు చెప్పే కార్యక్రమమని కేటీఆర్ స్పష్టం చేశారు. "కేసీఆర్ నాయకత్వం తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చింది. ఆగమనం సాధించడానికి చేసిన కృషి ప్రజలకు గుర్తుండేలా ఈ కార్యక్రమాలు చేయాలి" అని కోరారు. తెలంగాణ భవిష్యత్తు కోసం కేంద్ర పార్టీల దురహంకారాన్ని ఎదుర్కొనే దీక్ష చేపట్టడం అవసరమని, ప్రతి కార్యకర్త ఇందుకు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు

# అమలు చేయాలి

**నేడు 18 డిమాండ్లతో బీసీ రణభేరి మహాసభ..**

**అన్ని పార్టీల నేతలకు ఆహ్వానిస్తున్నాం**

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య**



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సంచలన ప్రకటన చేశారు. 18 డిమాండ్లతో బీసీ రణభేరి మహాసభ నిర్వహించనున్నట్టు వెల్లడించారు. దీనికి అన్ని పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నట్టు వివరించారు. ప్రైవేట్ రంగంలోనూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.మొత్తం 18 డిమాండ్లతో బీసీ రణభేరి మహాసభను నిర్వహిస్తున్నామని..

మిగతా 2లో..

## నా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు..

**44 ఏళ్ల క్రితం నాన్న నిర్మించిన ఇంట్లోనే ఉంటున్న**

**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**

వాస్తవాలు ఇలా వుంటే తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని రంగనాథ్ మండిపడ్డారు. తన ఇంటి విషయంలో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, తీవ్రంగా

మిగతా 12లో..

# సంపాదకీయం

## రైతులను మభ్యపెడుతున్న దళారులు

ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగంపంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదు. . ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఏటా ధాన్యం అమ్మకాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. మద్దతు ధరలను మిల్లర్లు మింగేస్తున్నారు. దళారులు దగా చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీంతో అన్నదాతలు అష్టకష్టాలు పడి పండించిన పంటలను అమ్ముకోవడంలో నానా కష్టాలు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా హడావిడి చేస్తోందే తప్ప రైతులకు అండగా నిలబడి ధాన్యం కొనేలా చేయలేకపోతోంది. కేంద్రం ఏనాడు కూడా సక్రమంగా ధాన్యం కొనేగోళ్లకు సంబంధించిన విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఇకపోతే అన్నదాతల అవసరాలు, అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా.. ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతులు అంటున్నారు. దీనిని పాలకులు చోద్యంగా చూస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణలో జిల్లాకో ఇద్దరు ముగ్గురు మంత్రులు ఉన్నా ఇదే దుస్థితి నెలకొంది. ఎపిలోనూ ధాన్యం మద్దతు ధరల కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. తేమ ఉందనో తాలు ఉందనో ఇబ్బందులు పెడుతున్నారు. దడవాయి లాంటి పద్దతి ఇక మరింత కృంగదీస్తోంది. ఇలా ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎప్పుడూ అన్యాయమే జరుగు తోంది. ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటలు చేతికి వచ్చినా సజావుగా కొనుగోళ్లు జరుగుతాయన్న భరోసా లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరపాలని అప్పుడే అక్కడక్కడా ఆందోళనలు చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు సక్రమంగా వ్యవహరిస్తే ఇలాంటి పరిస్థితి రాదు. కానీ ధాన్యం కొనుగోళ్లపై మాటలే తప్ప స్పష్టత ఇవ్వడం లేదు. పైకి మాత్రం ఆదేశాలు వచ్చాయని హడావిడి చేస్తున్నారు. రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా రైతుల సమస్యలు ఉన్నాయి. వారికి అండగా ఉంటామన్న మాటలే తప్ప చేతల్లో కానరావడం లేదు. ఇప్పుడు ధాన్యం సేకరణ విషయంలో రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలకు దిగింది. అయినా మార్పు లేదు. గతంలో జాతీయ ధాన్యం సేకరణ విధానం కోసం రైతులు చేసిన పోరాటం కేంద్రంపై రాజకీయ పోరాటంగానే బిజెపి భావించింది. అయినా ధాన్యం సేకరణలో ఓ జాతీయ విధానం అన్నది నేటికీ రూపుదాల్చలేదు. కనీసం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అయినా ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానాలు అవలంబించేలా చర్యలకు డిమాండ్ చేయాలి. ఒక్క ధాన్యం కొనుగేళ్లే కాదు.. అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. దేశంలో ప్రధాని మోడీ విధానాల కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. బతకడానికే కష్టపడుతున్నారు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా ప్రజలకు ఆహారభద్రత దక్కడంలేదు. దేశంలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరగుతున్నాయి. ఇటీవల బియ్యం ధరలు మళ్లీ పెరిగాయి. సన్నబియ్యం ధరలు ఏకంగా 68కి చేరువయ్యాయి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెరిగి సామాన్యులు నానాయాతనలు పడుతున్నారు. నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యాయసాయ దిగుముతలను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా నూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రం పై అన్ని రాష్ట్రాలు కలసి ఒత్తిడి తేవాలి. జాతీయ పంటల విధానం కోసం పోరాడాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటు న్నారే తప్ప ప్రజలను పట్టించు కోవడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపింది. అయితే ఇందులో ఎవరిది తప్పు..ఎవరిది కరెక్ట్ అన్నది తేల్చాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉండడం వల్ల ధాన్యం సేకరణలో మార్పులు చోటు చేసుకోవడం లేదు. రాష్ట్రాలుతమ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తున్నాయని కేంద్ర అధికారులు చెబుతున్నారు. జాతీయవిధానం కావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. వరి కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విమర్శల పర్వం ఇకముందు తగదు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. అనేకచోట్ల మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటలను కూడా సాగు చేస్తున్నారు. పలు జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలను ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, పత్తి తదితర పంటలు సాగయ్యాయి. ఈసారి వాతావరణ పరిస్థితులు అనుకూలించడం, సరిపడా నీటితడులు అందడంతో దిగు బడులు ఆశాజనకంగానే కనిపిస్తు న్నాయి. చివరి నిముషంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానం అవలంబించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## అబద్ధాల్లో సీఎం రేవంత్ రెడ్డికి పిహెచ్‌డీ ఇవ్వాలి

ఓడించారని హరీష్‌రావు స్పష్టం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు సీఎం కళ్ళు తెరిచి బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న హరీష్ రావు కాంగ్రెస్ తీరు బిజెపి వైఖరిపై మండిపడ్డారు. పోలీసులతో దాడి చేసి లాఠీ చార్జ్ చేయించారని ఆరోపించారు. ఉపముఖ్యమంత్రి భట్టి దళితులకు చేసే మేలు ఇదేనా? అని ప్రశ్నించారు. ఇప్పటికే విడుదలైన దళిత బంధు డబ్బులను వాళ్లకు అందించాలని కోరారు. లగిచర్లలో ఫార్మాసిటీ కాదు ఇండస్ట్రియల్ కారిడార్ అంటూ ఇప్పుడు సీఎం మాట మార్చాడని తెలిపారు. జులై 19, 2024 నాడు ఫార్మసిటీ అంటూ ఈ ప్రభుత్వమే గెజిట్ ఇచ్చింది...ఇప్పుడు నీవు ఇచ్చిన గెజిట్ పైనే అబద్ధాలు ఆడుతున్నావా అని ప్రశ్నించారు. ప్రజలకు క్షమాపణ చెప్పి ఆ గెజిట్ వెనక్కి తీసుకున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించాలని డిమాండ్ చేశారు.దాన్ని రద్దుచేసి కొత్త గెజిట్ ఇస్తేనే ప్రజలు ప్రచారం చేశారని విమర్శించారు. ఇప్పుడు పారే నీళ్లన్నీ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కాదా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మోసం చేశావు.... ఇప్పుడు అధికారంలో ఉండి కూడా మోసం చేస్తావా? అన్నారు. కాళేశ్వరం కూలిపోతే మూసికి నీళ్ల ఎలా పోతాయని ప్రశ్నించారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ పై సాక్షాత్తు ప్రధానమంత్రి లోకసభలో మెచ్చుకున్నారని తెలిపారు. మిషన్ భగీరథ గతంలో ఫెయిల్ అయిందని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు అదే మిషన్ భగీరథ ఇంజనీర్లతో మీటింగ్



వందరోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని మోసం చేశారని ఆరోపించారు. బాండ్ పేపర్ మీద రాసిచ్చి, దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మీరు ఇచ్చిన ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యం.. ఇక్కడ ఖూనీ అయిపోయిందని ఆరోపించారు. హుజురాబాద్ లో 18500 మందికి దళిత బంధు కేసీఆర్ మంజూరు చేశారని హరీష్ రావు తెలిపారు. వారిలో కొందరికి ఆగిపోయిన ఐదు లక్షలు ఇవ్వమంటే వారిపై నమ్ముతారని తెలిపారు పచ్చని పంటలు పండే భూములను తొండలు గుడ్డు పెట్టని భూములుగా రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు. కాళేశ్వరం కూలిపోయిందని చెబుతున్న నీవు 20 టీఎంసీల నీటిని అదే ప్రాజెక్టు నుంచి హైదరాబాద్ కు ఎలా తీసుకెళ్తావు? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 39 కాంపోనెంట్లలో మేడిగడ్డ అనేది ఒక కాంపోనెంట్. అందులో రెండు ఫిల్లర్లకు మాత్రమే డామేజ్ జరిగిందని తెలిపారు. గోరంతలు కొండంతలుగా గోబెల్ పెట్టి మాట్లాడాడని తెలిపారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు లాగానే హైదరాబాద్ కు 20 %ఎమ్% నీళ్లు తరలించాలని మాట్లాడుతున్నాడని తెలిపారు. మహాలక్ష్మి బకాయిలు కూడా చెల్లించాలని కోరారు. హుజురాబాద్ లో దళిత సోదరులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేసి దళిత బంధు అకౌంట్ ల ఫ్రీజింగ్ ఎత్తివేసి వారికి డబ్బులు విడుదల చేయాలని కోరారు. డిసెంబర్ 9 నుంచి జరిగే అసెంబ్లీలో దళితుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.

## చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు

# అమలు చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి.. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనగణలలో కులగన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి.. బీసీల సంక్షేమం కోసం పనిచేయాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్న కృష్ణయ్య.. కేంద్రం అమలు చేస్తున్న 27 శాతం నుండి 50 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలన్నారు. దేశంలోని 70 కోట్ల మంది బీసీల సంక్షేమానికి కేంద్రం రూ. 2 వేల కోట్లు ఇవ్వడం సమంజసమేనా? అని ప్రశ్నించారు. సోమవారం (25.11.2024)న నిర్వహించబోయే బీసీ రణ భేరి మహాసభకు అఖిలపక్షాన్ని పిలుస్తున్నాం.. అన్ని పార్టీల నేతలు వస్తున్నారని వెల్లడించారు. బీసీలకు 75 ఏళ్లుగా ఈ దేశంలో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల డిమాండ్లు పరిష్కరించేంత వరకు ఈ రణభేరి గ్రామ గ్రామానా కొనసాగుతూనే ఉంటదని స్పష్టం చేశారు. బీసీ ఉద్యమాల్లో పాల్గొని నాయకత్వాన్ని పెంపొందించుకొని ప్రజా ప్రతినిధులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఇటీవల కృష్ణయ్య సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.

బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి.. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. కనీస వసతులు లేని అద్దె భవనాలలోని హాస్టళ్లలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుకోలేని దుస్థితి నెలకొందన్నారు.

# ఎవరికి దక్కేనో..!?

అయితే కూటమిలోని మరో రెండు పార్టీలు కాంగ్రెస్, ఎన్సీపీ ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు.ఇక 'మహాయుతి'లో ఎన్నికలకు ముందు అలాంటి గందగోళం లేదు. ఈ కూటమి కూడా సీఎం అభ్యర్థిని ముందుగా ప్రకటించనప్పటికీ నేతలెవరూ దానిపై ఆసక్తి కనబరుస్తూ ప్రకటనలేమీ చేయలేదు.అయితే.. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవికి అనేక 'ఆప్షన్స్' ఉన్నాయని రాజకీయ విశ్లేషకుడు నిజమైన అధికారం దేవేంద్ర ఫడణవీస్ చేతిలో ఉంది' అని అప్పట్లో విపక్షాలు ఆరోపించాయి.అయితే గత రెండున్నరేళ్ల అధికారంలో రాష్ట్రాన్ని స్వతంత్రంగా నడపగలనని నిరూపించడంలో శిందే విజయం సాధించారు. లోక్‌సభ ఎన్నికల్లో శివసేన తరఫున ఏకనాథ్ శిందే 7ఎంపీ సీట్లు గెలిచారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆయన నేతృత్వంలోని శివసేన 57 స్థానాల్లో గెలిచింది.ఫలితాల అనంతరం శిందే విలేకరులతో మాట్లాడినప్పుడు.. 'మూడు పార్టీల నాయకులం కలిసి



అభయ్ దేశ్‌పాండే 'బీబీసీ మరాఠీ'తో చెప్పారు.బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించింది కాబట్టి ఆ పార్టీ నేత సీఎం కావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అభయ్ అభిప్రాయపడ్డారు.అయితే, త్వరలో ముంబయి కార్పొరేషన్ సహా, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండడంతో అవన్నీ దృష్టిలో పెట్టుకుని బీజేపీలోనే కొత్త ముఖాలను తీసుకువచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అదే నేతను సీఎంగా కొనసాగించడం లేదాఎన్నికల ఫలితాల తర్వాత మరొకరికి అవకాశం ఇవ్వడం కూడా జరగొచ్చని అభిప్రాయపడ్డారు.స్థానిక సంస్థల ఎన్నికలు, మరాఠా రిజర్వేషన్లపై కోర్టు నిర్ణయం వెలువడే వరకు ఏక్‌నాథ్ శిందేను ముఖ్యమంత్రిగా కొనసాగించడం మరో ప్రత్యామ్నాయం అని చెప్పారు.'మళ్లీ వస్తా' అని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఫడణవీస్‌కు అవకాశం ఇచ్చే అవకాశాలనూ కొట్టిపారేయలేమని అభయ్ చెప్పారు.బీజేపీ నుంచే కొత్త వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసి ఫడణవీస్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకొనే అవకాశాలూ ఉండొచ్చన్నారు.'అనేక ఆప్షన్స్ ఉన్నప్పటికీ ఏక్‌నాథ్ శిందే, ఫడణవీస్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి' అని అభయ్ దేశ్‌పాండే చెప్పారు.శివసేన అధినేత ఏక్‌నాథ్ శిందే ప్రస్తుత ముఖ్యమంత్రి. 2022లో శివసేనలో తిరుగుబాటు చేసి 40 మంది ఎమ్మెల్యేలను తనతో పాటు గౌహతికి తీసుకెళ్లారు. ఆయన చేపట్టిన 'గౌహతి తిరుగుబాటు' కారణంగా ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని మహావికాస్ అఘాడి ప్రభుత్వం కూలిపోయింది.ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వం కూలిపోగానే దేవేంద్ర ఫడణవీస్ ముఖ్యమంత్రి అవుతారని రాజకీయ విశ్లేషకులు కొంతమంది భావించారు. అయితే ఎవరూ ఊహించని విధంగా ఏకనాథ్ శిందేకు ముఖ్యమంత్రి పదవి దక్కింది.'ఏకనాథ్ శిందే నామమాత్రపు ముఖ్యమంత్రి, కూర్చుంటాం. ఎన్నికల్లో ఎలా కలిసి పోరాడామో అలాగే కలిసి నిర్ణయం తీసుకుంటాం' అని చెప్పారు.ముఖ్యమంత్రి ఎవరనే చర్చలో దేవేంద్ర ఫడణవీస్ పేరు బలంగా వినిపిస్తుంది. నిజానికి 2022లో ఏక్‌నాథ్ శిందే తిరుగుబాటు చేసి కూటమిలో చేరాలని నిర్ణయించుకున్న తర్వాత దేవేంద్ర ఫడణవీస్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారనే చర్చ జరిగింది. అయితే ఇప్పుడు బీజేపీకి ఎక్కువ సీట్లు రావడంతో ఫడణవీస్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారనే చర్చ జోరందుకుంది.బీజేపీ నేత ప్రవీణ్ దారేకర్ ఇటీవల మాట్లాడుతూ.. 'కూటమిలో ఎక్కువ స్థానాలు గెలిచిన పార్టీ నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థి ఉంటారు. అది ఫడణవీస్ అని నేను అనుకుంటున్నాను' అన్నారాయన.ఫలితాలు వస్తున్న సమయంలో ఫడణవీస్ స్పందిస్తూ.. 'ముఖ్యమంత్రి పదవికి ఎలాంటి ఫార్ములా లేదు. మూడు పార్టీల జాతీయ నేతలు కలిసి నిర్ణయం తీసుకుంటారు. ఇందులో ఎలాంటి వివాదానికి తావు లేదు. ఈ విషయాన్ని అమిత్‌షా స్పష్టం చేశారు. మూడు పార్టీల నేతలు కలిసి తీసుకునే నిర్ణయాన్ని అందరూ ఆమోదిస్తారు' అని చెప్పారు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు అజిత్ పవార్.2022లో ఏక్‌నాథ్ శిందే శివసేన నుంచి విడిపోగా... 2023లో అజిత్ పవార్ ఎన్‌సీపీ నుంచి వేరుపడ్డారు.శరద్ పవార్‌ను సవాలు చేస్తూ, 2023 జులైలో 8 మంది ఎమ్మెల్యేలతో శిందే ప్రభుత్వంలో చేరారు.అజిత్ పవార్ మరోసారి ఉపముఖ్యమంత్రి అయిన మాట వాస్తవమే కానీ, ముఖ్యమంత్రి కావాలనే తన కోరికను ఆయన దాచుకోవడం లేదు.'కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలో అజిత్ పవార్ ముఖ్యమంత్రి కాలేరని ఎవరూ చెప్పలేరు.ఎవరి అంచనాలకు అందని రీతిలో మహా కూటమి అజిత్‌పవార్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించవచ్చు' అని అభయ్ అభిప్రాయపడ్డారు.

## రుద్రంగిలోకి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు

యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, గల్ఫ్ వెళ్ళే వారికి స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించేందుకు అవకాశం ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు, వారికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు దొరికేందుకు గాను తెలంగాణ సర్కార్ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రంగి మండల కేంద్రంలో నూతన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పలు రంగాల్లో యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు సాధించేలా శిక్షణ ఇవ్వనున్నారు. ఈ టెక్నాలజీ సెంటర్‌లో రెండేళ్ల కాల పరిమితి కలిగిన ఆరు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సులు ఉండనున్నాయి. అందులో 244 సీట్లు అందుబాటులో ఉంటాయి. అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మిషనింగ్ టెక్నీషియన్-48, ఆర్టిసియన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్-20, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫయర్-48, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిషియన్-40, మెకానిక్ ఎలక్ట్రానిక్ వెహికల్-48, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్-40 సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో ప్రజలు ఎక్కువగా గల్ఫ్ దేశాలకు ఉపాధి నిమిత్తం వలస వెళ్లిన వారిలో సరైన కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడంతో వారు చాలా వరకు లేబర్ తదితర పనులతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. కాగా ఎక్కువ మంది గల్ఫ్‌కు వెళ్లే వారి కోసం రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఈ టెక్నాలజీ సెంటర్‌లో చదువుకొని విదేశాలకి వెళ్లే వారికి తప్పనిసరిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. స్టేట్ సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి, అందుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు.

## ఏపీకి మరో అల్పపీడనం ఎఫెక్ట్..

అల్పపీడనం ఏర్పడగా, మరలా అదే ప్రాంతంలో అల్ప పీడనం ఏర్పడినట్లు అధికారులు గుర్తించారు. దీని ప్రభావంగా దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య భాగాలపై నవంబర్ 25వ తేదీన వాయుగుండం గా మారి బలపడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ.. తదుపరి రెండు రోజుల్లో తమిళనాడు %-% శ్రీలంక తీరాల వైపు వెళ్లే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ కు మోస్తారు వర్షాల నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అలాగే భీకర గాలులు విస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు ప్రకటించారు. నేడు, రేపు వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉందని, 26వ తేదీన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురుస్తాయని తెలిపారు. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ కు ఈరోజు రేపు మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వారి ప్రకటించారు. ఎల్లుండి అనగా 26వ తేదీ వర్షాలతో పాటు ఉరుములతో కూడిన జల్లులు పలు జిల్లాలలో కురుస్తాయన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఈరోజు రేపు మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉండగా, 26వ తేదీ ఉరుములతో కూడిన మెరుపులు అధికంగా ఉంటాయని, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వారు ప్రకటించారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఉరుములు మెరుపుల సమయంలో బయట ఉండరాదని అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది. వర్షాలు కురిసే సమయంలో వ్యవసాయ మోటార్ల వద్దకు రైతులు వెళ్లకపోవడం మంచిదని, ఏదైనా సమస్యలు తలెత్తితే విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. కాగా ఓ వైపు ఇటీవల పెరిగిన చలిగాలులతో వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే సీజనల్ వ్యాధులు కూడా ప్రజలను బెంబేలెత్తిస్తుండగా, మరో వైపు వర్షసూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు.

## మీ వాహనాలపై ఆ స్టిక్కర్లు ఉన్నాయా? ఇక జైలుకే!

చాలా మంది వాహనాలపై రకరకాల స్టిక్కర్లు ఉంటాయి. కార్లు, బైకులు, ఆటోలు ఇంకా ఇతర వాహనాలు ఏమి కొన్నా కానీ వాటిపై అనేక రకాల స్టిక్కర్లు అంటించుకొని తిరుగుతూ ఉంటారు. అయితే కొన్ని రకాల స్టిక్కర్లు అంటించుకుంటే మాత్రం ఇక శిక్షలు తప్పవు. ఇంతకీ ఆ స్టిక్కర్లు ఏంటి?

మనలో చాలా మంది కూడా ఆన్ గవర్నమెంట్ డ్యూటీ, ఎమ్మెల్యే అని అనాధికారిక స్టిక్కర్లు తమ వాహనాలపై అతికించుకుంటారు. ఇలాంటి స్టిక్కర్లు అతికించుకొని ఉంటే కచ్చితంగా తీసి వేయండి. ఎందుకంటే ఇవి ఉంటే క్రిమినల్ కేసులు తప్పవని అంటున్నారు ట్రాఫిక్ పోలీసులు.. కొంతమది ఈ స్టిక్కర్లను అతికించుకొని చెడ్డ పనులకు పాల్పడుతున్నారని అధికారులు గుర్తించారు.అందుకే ఇలాంటి వారిపై ఫోకస్ పెట్టారు. ఎవరైనా ఎమ్మెల్యే ఆన్ డ్యూటీతో ఉన్నటువంటి స్టిక్కర్లు అతికించుకొని తిరుగుతుంటే వారిపై ఎంవీ ఆక్ట్ ప్రకారం ఇకపై కేసులు పెట్టనున్నారు. ఇలా అనధికారిక స్టిక్కర్లు అంటించుకొని వాహనాలు నడిపితే కచ్చితంగా ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేయనున్నారు. గతంలో కొంతమంది వాహన యజమానులు ప్రభుత్వ ఉద్యోగులకు కార్లను అద్దెకు ఇచ్చేవారు. అయితే ఆ కార్లపై ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని స్టిక్కర్లు అతికించే వారు. ప్రస్తుతం వారికి కార్లని అద్దెకు ఇవ్వకపోయినా అదే స్టిక్కర్ అతికించుకొని కార్లను నడుపుతున్నారు. కారుపై గవర్నమెంట్ ఆన్ డ్యూటీ స్టిక్కర్లు పెట్టుకొని ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన ఉల్లంఘన కిందకు వస్తుందని ట్రాఫిక్ ఉన్నతాధికారులు వార్నింగ్ ఇస్తున్నారు. రీసెంట్ గా హైదరాబాద్‌లోని సంతోష్ నగర్ పరిధిలో ఎమ్మెల్యే స్టిక్కర్‌తో ఓ కాస్ట్ లీ కారును ట్రాఫిక్ పోలీసులు చెక్ చేశారు. ఆ కారు లోపల ఏకంగా సైరన్ కూడా ఉం. ఆ కారులో ఎమ్మెల్యే గాని ఆయన కుటుంబం సభ్యులు కానీ ఎవరూ లేరు. దీంతో పోలీసులు ఎంక్వైరీ చేయగా వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారని తేలింది. ఎమ్మెల్యే స్టిక్కర్ అతికించి చెడ్డ పనులు చేయడం, అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ ఉండడంతో ఆ కార్ యజమానిపై కేసు ఫైల్ చేశారు. ఇక నుంచి వాహనాలపై ఇలాంటి స్టిక్కర్లు ఉంటే మోటరు వెహికల్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు కూడా ఫిల్ చేస్తామని ట్రాఫిక్ ఉన్నత అధికారులు వార్నింగ్ ఇస్తున్నారు.

## ఎస్సైకి ఘన సన్మానం..



బెజ్జూర్ నవంబర్ 24(ప్రజాజ్యోతి):
బెజ్జూర్ మండల కేంద్రంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కట్టే ప్రవీణ్ ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్ . పిఏ సి ఎస్ చైర్మన్ ఓం ప్రకాష్ .మాజీ సర్పంచ్ దుబ్బుల నన్నయ్య. శైలేష్ చారి .సత్తయ్య. బాబురావు. యాద సంతోష్ .మిర్యాల మనీష్ .రాచకొండ ఆదర్శ. మాహేర్ అలీ. మల్లేష్ .తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై కట్టే ప్రవీణ్ ను సన్మానించిన కొనేరు కోనప్ప అనుచరులు

బెజ్జూర్ నవంబర్ 24(ప్రజాజ్యోతి):
బెజ్జూర్ మండల నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన కట్టే ప్రవీణ్ ని సిర్పూర్ నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు కొనేరు కొనప్పగారి అనుచరులు మార్యద



పూర్వకంగా కలిసి ఘనంగా శాలువతో సత్కరించి మిఠాయిపంచి స్వాగతం పలికారు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యులు,సర్పంచ్లు,ఎంపిటిసిలు సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్లు కొనేరు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం కేంద్రంగా గ్రామాల్లో సత్సంగ మండలి భజన మహా హారతి కార్యక్రమాలు

బెల్లంపల్లి, నవంబర్ 24(ప్రజాజ్యోతి)
మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల పరిధిలోని గ్రామాల్లో







వారంలో ఒక రోజు ఒకగంట సమయం భగవంతుని సన్నిధిలో గడపాలని ఆశిస్తున్నట్లు శ్రీ సత్యమేవ జయతే ఫౌండేషన్ కార్యకర్తలు పేర్కొన్నారు, ప్రతి గ్రామంలో సత్సంగము భజన మహా హారతి కార్యక్రమం ప్రతి వారం నిర్వహించి మానసిక ఒత్తిడి తగ్గించడం కొరకు ప్రశాంతంగా జీవించడానికి ధర్మరక్షణ కొరకు జాగ్రత్తలు పాటించి హైందవ చైతన్యం ప్రజల్లో రావాలని ప్రపంచ వ్యాప్తంగా శాంతి యుతంగా జీవించాలని,ప్రజలను ఆధ్యాత్మిక మార్గంలో తీసుకు రావడానికి మనోధైర్యాన్ని నింపి మానవతా విలువలు నేటి తరం పిల్లలకు తెలిచేట్లు చేయాలి, పండుగల ప్రాముఖ్యత రానున్న తరాలకు అందించటానికి శ్రీ సత్యమేవ జయతే ఫౌండేషన్ పనిచేస్తోందని సేవావ్రతి మల్లేశం గజ్జెల్లి తెలిపారు, ఈ కార్యక్రమంలో వారం వారం సమయం ఇవ్వడం కొరకు కస్తూరి మొండయ్య చారి ముందుకొచ్చారు, వారు గోపాల నగరం దేవాలయం లో పూజారి గా సేవలందిస్తున్నారు, ధర్మ జాగరణ చేయాలి అని పేర్కొన్నారు.

## తాండూర్ మండల బీఆర్ఎస్వీ అధ్యక్షుడిగా శ్రీకాంత్

బెల్లంపల్లి, నవంబర్ 24(ప్రజాజ్యోతి)
తాండూర్ మండల బీఆర్ఎస్వీ అధ్యక్షుడిగా దోంగ్రీ శ్రీకాంత్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ నియామకపత్రాన్ని అందించారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు నియామక పత్రాన్ని అందించినట్లు శ్రావణ్ పేర్కొన్నారు. పార్టీ పటిష్ఠానికి అంకితభావంతో కృషిచేయాలని సూచించారు.






## భక్తులతో కిటకిటలాడిన గుడెం గుట్ట



దండేపల్లి, ప్రజాజ్యోతి : తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం ఆదిలాబాద్ జిల్లా తో పాటు పక్కల జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. గోదావరిలో స్నానాలు ఆచరించి దీపాలను వదిలారు.ఆలయంలో 584మంది దంపతులు వ్రతాలు చేసుకున్నారు.భక్తులు ఆలయం ప్రాంగణంలో అర్చక స్వాములకు దీపాలను దానం చేశారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.రాగి చెట్టు వద్ద 365వత్తులతో దీపాలు వెలిగించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాను

దండేపల్లి, ప్రజాజ్యోతి : తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామిని ఆదివారం పెద్దపల్లి



ఎంపీ గడ్డం వంశీకృష్ణ దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. శేష వస్త్రాలతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ
మొట్టమొదటిసారిగా గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను 1964 లో స్వయంభు వెలసిన స్వామి వారి ఆలయానికి లక్షల మంది భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకోవడం గొప్ప విషయం కోరిన కోరికలు తీర్చే దేవుడిగా సత్యనారాయణ స్వామి కొలువై ఉన్నాడని అన్నాడు.ఈ ఆలయం ఇంకా అభివృద్ధి కావాల్సి ఉంది అభివృద్ధి కోసం నా ఎంపి



ఫండ్స్ నుంచి నా వంతు సహకారం అందిస్తానన్నాడు.తెలంగాణలో మరో అన్నవరంగా పిలవబడుతున్న గూడెం సత్యనారాయణ స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నాడు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సంకటాల శ్రీనివాస్, ఆలయ అర్చకులు రఘు స్వామి, సత్యనారాయణ స్వామి, సురేందర్ స్వామి,వేద పండితులు నారాయణ శర్మ, భరత్ శర్మ అయన వెంట నాయకులు తోట రాజయ్య, దమ్మ సునిల్, శతరాజీ రవి, బిళ్ళకూరి బాపు,బండి సాదనందం, నల్ల శంకర్, శతరాజీ మల్లేష్, తాంద్ర దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

## వైష్ణవ ఆయత చండీయాగం లో మాజీ మంత్రి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్24 ,( ప్రజాజ్యోతి ).
నిర్మల్ జిల్లా కేంద్రంలో 84వ విశ్వశాంతి మహాయోగ మహొత్సవ అయిత చండీయాగము, అతిరుద్ర యాగం విశిష్టల వల్ల ప్రజానీకానికి శుభం జరుగును అని అయిత చండి, అతి రుద్ర ,శ్రీ సీతారామ





సామ్రాజ్య పట్టాభిషేక, చతుర్వేద పూర్వక మహా గణపతి, మహాసౌర్య, సుదర్శన, లక్ష్మీనారాయణ సహిత శ్రీమద్ భగవద్గీత ఇంతటి మహత్కార్యము మన నిర్మల్ కలో నిర్వహించడం నిజంగా మనదృష్టమని,ఈ యాగాన్ని దిగ్విజయం చేస్తున్న ప్రజానీకానికి తప్పకుండా ఆ కృష్ణ భగవానుని ఆశీర్వచనాలు అందుతాయని తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం లో భాగంగా శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కుటుంబ సభ్యులతో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు జరిగే , జపము, పారాయణము, అభిషేకము

## సప్తాహలతో గ్రామాల్లో ఐక్యత భావం

### తాళాసప్తమి వేడుకలతో గ్రామాల్లో ఐక్యత భావం
### విఠలేశ్వర ఆలయా అభివృద్ధి కి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రాముఖ్యత
### రెండవ పండరీపురంగా పేరు పొందుతున్నా కుబీర్ మండల విఠలేశ్వరాఆలయం

ముధోల్, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):
తాళాసప్తమి వేడుకలు గ్రామాల్లో ఐక్యత భావాన్ని





పెంపొందిస్తాయని కుబీర్ మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ వేడుకలు భక్తి సంస్కృతిక విలువలను పునరుద్ధరిస్తాయని, విఠలేశ్వర ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామస్తుల భాగస్వామ్యంతో వేడుకలు ఘనంగా జరిగాయి.సప్తాహ వేడుకలతో గ్రామస్తులు మధ్యం,మాంసాన్ని మాని భక్తిభావంతో మెలగడం శుభపరిణామని పేర్కొన్నారు.ఉదయం కాగడా హారతి,రాత్రి భజనలు,సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.రెండవ పండరీపురంగా ప్రసిద్ధి చెందుతున్నా విఠలేశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కుబీర్ మండల బీజేపీ నాయకులు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి యదావిధిగా ప్రజావాణి

కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్24 ,( ప్రజాజ్యోతి ).



ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి గత రెండు వారాలుగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా రద్దు చేయడం జరిగిందని, సోమవారం నుండి ప్రజావాణి యదావిధిగా కొనసాగు తుందని కావున అర్జిదారులు ఈ విషయాన్ని గమనించగలరని తెలిపారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మూధోల్,నవంబర్ 24 (ప్రజాజ్యోతి):
బాసర ట్రిపుల్ ఐటీలో వరుసగా జరుగుతున్న ఆత్మహత్యల ఘటనలు నిరోధించడానికి తగు చర్యలు తీసుకోవాలని వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ ని బైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంనాథ్ నాయక్ విన్నపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఫలాలు విద్యార్థులకు అందజేయాలని కోరారు. రాబోయే రోజుల్లో సమస్యలు పునవృతం కాకుండా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని విన్నపించారు.అంతరం వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జనహిత అన్నపూర్ణ 294 వ సారి అన్నదాన కార్యక్రమం.

### పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం

బెల్లంపల్లి, నవంబర్ 24(ప్రజాజ్యోతి)
జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 294 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో



జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంభించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆదివారం రోజున దాతల కోరిక మేరకు 294 వ సారి దాత హైదరాబాద్ వాస్తవ్యులు మట్టపర్తి ప్రతిమ-శశికిరణ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు సాయి కృష్ణ గాదు జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి, కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, పెద్ది చందు తదితరులు పాల్గొన్నారు.

## దాతల కోరికపై అమ్మబడి ఆధ్వర్యంలో అన్నదానం

బెల్లంపల్లి, నవంబర్ 24(ప్రజాజ్యోతి)
మంచిర్యాల జిల్లా:బెల్లంపల్లి పట్టణం అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఆదివారం రోజున పేరు చెప్పుకోని గుప్తా దాత పూర్తి సహకారంతో అన్నదాన




కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 297వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కారంపూడి శ్రీనివాస్ రాజ్ (యోగ టిచర్ ) అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య, రొడ్డ హరీష్,కుడికాల తేజ ఆశ్వీని, సాయి ఈశ్వర్,చెందుపట్ల లింగమూర్తి, యం డి యుసుఫ్,కొలపూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు సెయింట్ థెరిస్సా విద్యార్థులు ఎంపిక

బెల్లంపల్లి, నవంబర్ 24(ప్రజాజ్యోతి)
మంచిర్యాల జిల్లా బీ తాండూర్ మండలం రేపల్లెవాడ లొ గల సెయింట్ థెరిస్సా



హైస్కూల్ విద్యార్థులు మంచిర్యాల జిల్లాలో డిసెంబర్ 1 నుండి 3 వరకు జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కవడం జరిగింది అని ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోనీ తెలియజేశాడు, ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మంచిర్యాల లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో సెయింట్ థెరిస్సా స్కూల్ నుండి విద్యార్థులు పాల్గొనడం జరిగింది అని, ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డి.ఆశ్రిత షార్ట్ పుట్ లో జిల్లాలో రెండవ స్థానం, మరియు ఎస్ కే సాజియా స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో మూడవ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు కావడం జరిగింది, అని అన్నారు, రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ కనబర్చాలని విద్యార్థులకు తెలియజేశారు, క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని అన్నారు పాఠశాలల్లో విద్యార్థులకు నిత్యం క్రీడల మీద ఆసక్తి కలిగేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వారికి కోచింగ్ ఇప్పించడం జరుగుతుందని అన్నారు విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొని శరీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని అన్నారు , ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు (పిఈటి)శ్రీకాంత్, మహేష్ కూడా విద్యార్థులను అభినందించడం జరిగింది.

## మహేష్ కుమార్ ని కలిసిన వైస్ చైర్మన్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు

బెల్లంపల్లి, నవంబర్ 24(ప్రజాజ్యోతి)
టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని ఆదివారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప మనోహర్, టిపిసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ అడ్వకేట్ ఉదయ్ కాంత్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు



## వనపర్తి జిల్లా వాసికి డాక్టరేటు..

**- సామాజిక చైతన్యానికి విద్య ఒక ఆయుధమని నమ్మాను**

**- డాక్టరేట్ పొందడం ఎంతో ఆనందంగా ఉంది**

**- డా,, చిట్టి రాజుల యాదగిరి**

వనపర్తి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):

సామాజిక చైతన్యంఅనేది విద్య వల్లనే జరుగుతుందని, సమాజాన్ని చైతన్య పరచాలంటే విద్య ఒక ఆయుధంలా పనిచేస్తుందని, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ సంపాదించిన చిట్టి రాజుల యాదగిరి అన్నారు. వనపర్తి జిల్లా, గోపాల్ పేట మండలం, ఎదుట్ల గ్రామానికి చెందిన చిట్టిరాజుల యాదగిరి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ను రాజనీతి శాస్త్ర విభాగంలో తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి కార్యాచరణ కమిటీల పాత్ర,హైదరాబాద్ జిల్లాలో అధ్యయనం పై ప్రొఫెసర్ నాయుడు అశోక్ పర్యవేక్షణాలో పరిశోధనను పూర్తి చేశానని, ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తూ, తనను ప్రోత్సహించి సహకారం అందించిన తమ తల్లిదండ్రులకు, అన్నయ్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వనపర్తి జిల్లా, ప్రాంతానికి చెందిన వ్యక్తి ఉన్నత చదువులు చదివి పరిశోధన పూర్తి చేయడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని మిత్రులు శ్రేయోభిలాషులు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని తనకు తెలిసిన విద్యను పదిమంది పేద విద్యార్థులకు పంచుతానని వీలైనంత ఎక్కువ మందిని చైతన్యపురుస్తానని అన్నారు.



## నేడు రామాలయంలో శివపార్వతుల కళ్యాణం

నాగర్ కర్నూల్,నవంబర్ 24 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ లోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో కార్తీకమాస చివరి సోమవారాన్ని పురస్కరించుకుని నేడు శిలువపార్వతుల కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.సోమవారం సాయంత్రం 5:30 ని లకు భక్తులచే సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ పఠనం, 6:15 నిమిషాలకు కార్తీక సామూహిక దీపారాధనలు6:30 నిలకు ఆకాశ దీపోత్సవం,శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అసక్తి కల భక్తులు తమ ఇంటి నుండి స్వామి,అమ్మ వారికి వస్త్రాలు తలంబ్రాలు తీసుకుని రావాలని,కళ్యాణ్ ఉత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాల పాత్రులు కావాలని ఆయన కోరారు.



## చెన్నకేశవ ఆలయంలో కార్తీక పూజలు

నాగర్ కర్నూల్,నవంబర్ 24 (ప్రజా జ్యోతి)

బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డమాన్ గ్రామంలో గల శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో భక్తులచే కార్తిక పూజలు జరుగుతున్నట్లు ఆలయ అర్చకులు కేశవాచార్యులు తెలిపారు.ప్రత్యేకంగా అష్టోత్తర శతనామాలతో పూజలు,అశ్వవాహనం మీద స్వామి వారి అశ్వవాహన సేవ





ప్రతిరోజు భక్తులు నిర్వహిస్తున్నారని, భక్తులందరూ స్వామివారికి భజనలు మంగళ హారతులు నిర్వహిస్తున్నారని అన్నారు.ఆంజనేయస్వామికి సింధూర లేపనం తమలపత్ర ఆకు పూజ మన్యూ సూక్త విధానేనా నిర్వహిస్తున్నరని ఆయన కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాసల్గొంటున్నారు.

## నేడు జడ్చర్ల లో 68 వ ఏస్ జీ ఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం

జడ్చర్ల నవంబర్ 24 (ప్రజా జ్యోతి)

ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలు జడ్చర్ల పట్టణంలో అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి 25 నుండి 27 వరకు రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల బాయ్స్ గర్ల్స్ పాల్గొన్న ఉన్నాయని ఈ పోటీలకు జడ్చర్ల పట్టణంలోని మినీ స్టేడియంలో బాయ్స్ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్టేడియంలో గర్ల్స్ జట్ల కు పోటీలు నిర్వహించనున్నామని ఇందుకు గాను మైదానాలు సిద్ధం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ ఫుట్బాల్ పోటీలను ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఎస్ ఏ టి జి ఎస్ చైర్మన్ శివసేన రెడ్డి జిల్లా అధికారులు పాల్గొననున్నారని ఈ క్రీడల్లో పాల్గొన్న నున్న ఉమ్మడి పది జిల్లాల క్రీడాకారుల బసకై వైష్ణవి జూనియర్ కాలేజ్ చైతన్య జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసినట్లు ఫిజికల్ డైరెక్టర్ మోయిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ మినహాజుద్దీన్, తూడీ అనిల్ రెడ్డి, వంశీకృష్ణ,వంశీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇంటింటి సమగ్ర సర్వే డేటా ఎంట్రీ చేయాలి:రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కమల్లు

గద్వాల నవంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి)

:సమగ్ర ఇంటిం ఉన్నటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని,సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని,ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార• ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్,ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని,వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు వెళ్లిన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు.కొన్ని వసతి గృహాల్లో,రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని,ఈ పాఠశాలలో



ఆహారం,పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్,కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి ఇంసంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రం విడుదల చేస్తున్న మాలాల హక్కుల నాయకులు

**మాలల సింహగర్జన సభ విజయవంతం చేయండి**

**సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కోడిగంటి నందం**

జడ్చర్ల నవంబర్ 24 (ప్రజా జ్యోతి)

మాలల సింహ గర్జన హైదరాబాద్ లో తలపెట్టిన మాలల సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ



నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం వేముల గ్రామంలో కరపత్రం విడుదల చేశారు ఆ సంఘం సభ్యులు. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి నందం మాట్లాడుతూ మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకాలని రాజ్యాంగ హక్కులను కాల రాస్తూ ఉంటే చూస్తూ ఊరుకోవద్దన్నారు. మలాలా హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగ హక్కులు కాపాడుతూనే మాలల ఆత్మ గౌరవాన్ని కాపాడుకునే ఉద్యమంలో భాగస్వామ్యం అవుదామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలని. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటూ నుంచి అనగా 2 జూన్ 2014 నుండి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి పథకాల వారిగా లబ్ధి పొందిన 59 షెడ్యూల్ కులాల వారీగా వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం రిజర్వేషన్ 15 నుంచి 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు కులాల వారిగా బహిర్గతం చేయాలని. ఎస్సీ సంక్షేమ ఫలాలు దళిత బంధు లబ్ధిదారుల జాబితాను కులాల వారీగా విడుదల చేయాలాన్నారు. గురుకుల మరియు ఓవర్సీస్ విద్యా రంగాల్లో లబ్ధి పొందిన మాల మాదిగల ఉప కులాల వారిగా లెక్కలతో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదని కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ బ్యాక్ లాక్ పోస్టులను వెంటనే భర్తీ చేస్తూ ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల కులాల సీనియర్ సభ్యులు పెరుమళ్ళ జంగయ్య దామోదర్ లకుమల్లా రామస్వామి,రాజు,గోరేటి చెన్నయ్య,రామచంద్రయ్య వేణుగోపాల్,శివ రాము కోడిగంటి,ఆంజనేయులు సమతా సైనికుల సభ్యులు పెరుమాళ్ళ రామకృష్ణ ఇరుకుల శివ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 96% పూర్తయిన కుటుంబ సర్వే

**-వసతి గృహాల ప్రత్యేక అధికారుల నియామకం**

**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, నవంబర్ 24(ప్రజా జ్యోత

జిల్లాలో కుటుంబ సర్వే 95% పూర్తయిందని,డేటా ఏంట్రి పకడ్బందీ గా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ దావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవా సహాయం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉప ముఖ్యమంత్రి కి వివరిస్తూ నాగర్ కర్నూలు జిల్లాలో చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన సర్వే 96% పూర్తయిందని సర్వేలో జిల్లాలో మొత్తం 2,50,596 నివాసాలు గుర్తించగా శనివారం వరకు 2,39,321 (96%) నివాసాలలో సర్వే పూర్తి చేసినట్లు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉప ముఖ్యమంత్రి కి వివరించారు.రానున్న రెండు రోజుల్లో 100% సర్వేను పూర్తి చేయడం జరుగుతుందని,ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇంటికి తాళం వేసిన కుటుంబాలకు సమాచారం అందించి వారి కుటుంబ సభ్యులతో వివరాలను కనుక్కొని సర్వే ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.సర్వే పూర్తయిన కుటుంబాలకు సంబంధించిన వివరాల కంప్యూటర్వీకరణ ప్రక్రియను సజావుగా సాగేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లపై శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి వాలీబాల్ టోర్నమెంట్ లో భాగంగా

- **ప్రథమ బహుమతి లక్ష రూపాయలు**
- **ద్వితీయ బహుమతి 50,000**




- **తృతీయ బహుమతి 25000అందజేసిన**
- **సి ఎస్ విటల్ మెమోరియల్ ట్రస్ట్**

శంకర్ పల్లి 24 నవంబర్ (ప్రజా జ్యోతి)

శంకర్పల్లి మండల టంగాటూర్ పరిధిలోని ఓ ఫామ్ హౌస్ లో వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిధులు జీ ఆర్, కిరణ్ డివిఎం టీజీ ఆర్టీసీ మరియు మాజీ జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు,సుభిషి ఇన్ఫ్రా ప్రాజెక్టు చైర్మన్ టి. వేణుగోపాల్ రెడ్డి, ప్రశాంత్, మాట్లాడుతూ... గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత నైపుణ్యాలను అందిపుచ్చుకోవడానికి సిఎస్ విట్టల్ మెమోరియల్ ట్రస్ట్ చేయూతనందిస్తుందని ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ అజయ్ మరియు శ్రీనివాస్ ఎలవర్తి అన్నారు. జాతీయ స్థాయిలో క్రీడాకారులతో టోర్నమెంటును నిర్వహించడం అభినందనీయమని ఇకముందు నిర్వహించే ఎలాంటి ట్రస్ట్ ఈ కార్యక్రమాలకు మా సంపూర్ణ సహకారం అందజేస్తామని అన్నారు. టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిని సదరన్ సునామి టీం కి ద్వితీయ బహుమతి మరియు జీఎస్టీ ముంబై తృతీయ బహుమతి రైల్వేస్ వారు గెలుచుకున్నారు. వారికి ప్రథమ బహుమతి రూపాయలు 1,00000 ద్వితీయ బహుమతి ద్వితీయ బహుమతి 50,000 తృతీయ బహుమతి 25,000 అందజేసి అభినందనలు తెలిపారు

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు అజయ్,ఇండియన్ ఆర్మీ సునీల్ గౌడ్ ,వెంకట్, రవి,గోపాల్,ప్రశాంత్,గిరీష్, భరత్, కిషర్,జైపాల్ రెడ్డి , మరియు %చీ = ×% స్నేహితులు వివిధ రాష్ట్రాల క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవుడు లింగ ధారణ చేసి శివుని పూజించాలి

**-సమాజానికి ఎప్పుడూ మా అండదండలు ఉంటాయి**

**శ్రీ ష. బ్ర. 108 శివయోగి శివాచార్య స్వామి**

**వీరశైవుడంటే వీరత్వానికి ప్రతీక**

**12 వ శతాబ్దంలోనే బసవేశ్వరుడు సమ సమాజం నెలకొల్పాడు**

సంగారెడ్డి, నవంబర్ 24,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి

వీరశైవుడు లింగ ధారణ చేసి శివుని పూజించాలని, వీరశైవ సమాజానికి ఎప్పుడూ మా అండదండలు ఉంటాయని శ్రీ ష. బ్ర. 108 శివయోగి శివాచార్య స్వామి అన్నారు వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదివారం సంగారెడ్డి ప్రాంతంలో గల కలబ్ గూర్ మంజీరా డ్యామ్ గంగా సహిత ఉమామహేశ్వర శివాలయంలో కార్తీక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వామివారు హాజరై ప్రసంగించారు.

వీరశైవుడు అనుసరించాలని ధర్మాలను ,



ఆచారాలను ఆయన క్షుణ్ణంగా వివరించారు. వీరశైవులుది లింగ ధారణ సమయంలో చేసే కార్యక్రమాలు పూజా విధానం , శివ ధ్యానం తదితర అంశాల గురించి భక్తులకు వివరించారు. తాము వీరశైవుల విషయంలో సమాజం విషయంలో ఎప్పుడైనా ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నామని హామీని ఇచ్చారు . మునుముందు జరిగే కార్యక్రమం కూడా స్వామి హాజరవుతానని అన్నారు .

అనంతరం టీజీఎస్ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ వీరశైవుడంటే వీరత్వానికి ప్రతీక అని, 12 వ శతాబ్దంలోనే బసవేశ్వరుడు సమ సమాజం నెలకొల్పాడని, ఆయన బాటలో నడుస్తున్న వీరశైవులు ఆదర్శనీయులన్నారు.

సమాజంలో మహిళను ఉత్తేజ పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విరుశైవులు అంటే శివుని పూజించే వారు కావున వారు నిర్మల మనసుతో ఉంటారన్నారు.

గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 టీజీఎస్సంవత్సరాలు యువత ఉద్యోగాలు లేక విలువలు ఆడారని, కాంగ్రెస్ వచ్చిన యువతకు ఉద్యోగాలు ఇచ్చి ఉద్యోగాల భర్తీ చేయడం జరిగిందని అభివర్ణించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు సమచితస్థానం కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వీరుశైవులకు 4% కల్పించడమే కాకుండా బీసీలలో కలపడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో నే అందరికీ మేలు జరుగుతుందన్నారు. తాను ఎప్పుడైనా వీరి శైలుకు అండగా నిలుస్తానని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం వీరశైలింగాయతి లింగ బలిజ రాష్ట్ర అధ్యక్షులు సంగమేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వీరశైవులు 40 లక్షల మంది ఉన్నారని, అందరూ ఏకం చేయమనే తమ సమాజం ఉద్దేశం అన్నారు. నేడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగడం అన్న తర్వాత ఇంకా సంఖ్య పెరుగుతుందని అన్నారు. సమాజాన్ని ఏర్పడిన తర్వాత ఎన్నో ఆదర్శమైన కార్యక్రమాలు చేపట్టామన్నారు . దాంతో వీరశైవులకు ఎంతో మేలు జరిగిందన్నారు . జిల్లాలో సమాజం చేపట్టబోయే ప్రతి కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు అండదండలు ఉంటాయి అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కార్తీక వనభోజనాలతో అందరి వీరశైవులతో కలిసే అవకాశం కలిగిందన్నారు . ప్రతి వీరశైవుడు తమ సమాజం గురించి ఆలోచించాలని తద్వారా ప్రభుత్వానికి తమ ఉనికిని చాటుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు కార్పొరేషన్ కావాలని అడిగిన వెంటనే 50 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా అనే ధన్యవాదాలు తెలిపారు. ఇంకా వీర సమాజం తమ ఉనికిని చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసిన జిల్లా కమిటీని ఆయన అభినందించారు .

వీరశైవ లింగాత్ లింగ బలిజ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ పాటిల్ ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ధనుంజయ, గోవురాజు , మధు శేఖర్, అశోక్, శివకుమార్ , సంగమేశ్వర్, వీరేశం, వీరశైవ లింగాయత్ లింగ బలిజ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర మహిళా నాయకులు జిల్లా మహిళా నాయకులు తదితరులు వీరశైవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలు వసతి గృహానికి ఒక ప్రత్యేక**

అధికారిని నియమించడం జరిగిందని ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు కావలసిన సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం భోజనం, అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు ప్రతి వారంలో రెండుసార్లు పాఠశాలలు,గురుకుల పాఠశాలలు,హాస్టళ్లకు తమతో పాటు అదనపు కలెక్టర్ సందర్శిస్తున్నట్లు కలెక్టర్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని ఉప ముఖ్యమంత్రి కలెక్టర్ లకు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం అధికారులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారంటీ అమలులతో ప్రతిపక్షాల్లో గుబులు

* కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సడవలి

**మహాముత్తారం,నవంబర్24.**ప్రజాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ప్రజలు సంతోషంగా ఉండటాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి అన్నారు.ఆదివారం ఆయన మండల కేంద్రములో మాట్లాడుతూగడిచిన పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ప్రజా సంక్షేమం మరిచి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేసి లక్షల కోట్ల ప్రజా ధనాన్ని ప్రాజెక్టుల పేరిట దోచుకుందని విమర్శించారు.మా నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉండి నియోజకవర్గ అభివృద్ధి కోసం అనుక్షణం కృషి చేస్తున్నారని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి తోపాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అదుపులో పెట్టడానికి విదేశీ వ్యాపార సంస్థలను మన రాష్టానికి రప్పించి పారిశ్రామికంగా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాడని గుర్తు చేశారు.మరోసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశి రాజ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు రాజు నాయక్,మండల పార్టీ జనరల్ సెక్రటరీ మోత్కూరి రవి, మేకల మల్లయ్య, అట్టెం రమేష్, మాముత్తరం గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, మహా ముత్తారం యూత్ టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, సంయుక్త కార్యదర్శి ధన్ సింగ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నూకల రవి, మహా ముత్తారం మాజీ ఉపసర్పంచ్ వేముల మధుకర్, సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మార్క వెంకటేశ్వర్లు.. పరశురాం,మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు లింగమాళ్ల మల్లేష్, రజాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి బాల్య మిత్రుల చేయూత

మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత.



**రాయపర్తి నవంబర్ 24 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలోని రజక కాలనీకి చెందిన మచ్చ సైదులు, అతని తల్లి మచ్చ అండాలు ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మచ్చ సైదులు క్లాస్మేట్స్ (బాల్యమిత్రులు) రాయపర్తి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న స్నేహితులంతా కలిసి ఆదివారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా తలా కొంత జమ చేసుకున్న నగదుతో 100 కేజీల బియ్యం అందజేసి చేతనందించారు. మృతుడి తండ్రి మచ్చ కొమురయ్యకు మనోధైర్యం కల్పించారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో సైదులు క్లాస్మేట్స్ మచ్చ రాజు, కుంట ప్రభాకర్, చిన్నాల రాజు, బండారి హరిశంకర్, పొడిశెట్టి సరిత సుధాకర్, మహమ్మద్ రఫీ, ఎర్ర లింగయ్య, మచ్చ శివరాజు, మల్యాల కృష్ణ, గూడ రాజు, మచ్చ రమేష్, దోకురు సోమేందర్, మహమ్మద్ అఫ్సర్ పాషా, సోడెపు శ్రీనివాస్, వేముల రమేష్, మహమ్మద్ సర్వర్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి, నవంబర్ 24, ప్రజా జ్యోతి.** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం పేర్కవేడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దురిశెట్టి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి 50 కేజీ ల బియ్యం ఆర్థిక సాయం చేసిన రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్,మండల మహిళా అధ్యక్షురాలు ఉగ మనిత, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు, బండి కుమార్,ఎడ్ల పెల్లి నరేందర్ రావు,దురిశెట్టి రమేష్,షాపురం సాయిలు,ఎండి రఫీ దురిశెట్టి రజినీకాంత్, ఎండి రహీం సల్ల కొమురయ్య, పాల పుల్లయ్య,తదితరులు నాయకులు పాల్గొనడం జరిగింది.

## మరిపెడ ఎస్సై సతీష్‌ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

**మరిపెడ,నవంబర్24(ప్రజాజ్యోతి)** ఉత్తమ ప్రతిభ కనపర్చి తెలంగాణ డిజిపి చేతుల మీదుగా మరిపెడ ఎస్ ఐ సతీష్ ప్రశంశలతో పాటు రివార్డ్ అందుకున్న సందర్భంగా మరిపెడ కాంగ్రెస్ నాయకులు ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసి పులా బొకే అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించి మరెన్నో అవార్డులు, రివార్డులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్జల్,సయ్యద్ సర్వర్,ఫ్రూట్ అప్సర్,బల్లెం రవి,భయ్యా లింగయ్య,రమేష్ నాయక్,రవి,శీను, గోరే రహీం, అప్సర్,లెజెండ్ పరశురాములు,రెగ్జిన్ మహబూబ్ పాషా, ఖాజాపాషా, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

*నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, నవంబర్ 24 ( ప్రజాజ్యోతి ) :** నియోజకవర్గ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో ఎస్ పి డి సి ఎల్, ఎస్డిఎఫ్ , ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్ , కుడా , జి డబ్ల్యూ ఎంసీ ద్వారా సుమారు 18కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను ఆయా గ్రామాల స్థానిక నాయకులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఆదివారం ఎస్డిఎఫ్ మరియు ఈ జి ఎస్ ద్వారా సిసి రోడ్లు, కమ్యూనిటీ హల్లు, పాఠశాల భవనాలు, గ్రామ పంచాయితీ భవనాలు అలాగే లో ఓల్టేజ్ మరియు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండడానికి విద్యుత్ శాఖ ద్వారా సబ్ స్టేషన్ల నిర్మాణానికి సుమారు 18కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను ఆయా గ్రామాల స్థానిక నాయకులకు అందజేసినట్లు తెలిపారు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించడాని 6కోట్ల రూపాయలతో 132/33కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టనట్లు తెలిపారు. దింతో నియోజకవర్గంలో చాల వరకు లో ఓల్టేజ్ సమస్య తగ్గిందని అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నాలుగు 33/11కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి మంజూరు తీసుకు వచ్చినట్లు తెలిపారు. చిల్పూర్ మండలం కొండాపూర్, జఫర్ గడ్ మండలం సాగరం, రఘునాథపల్లి మండలం పుచ్చపల్లి గ్రామాలలో 33/11కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే స్టేషన్ ఘనపూర్ కు డీఈ ఆఫీస్ మంజూరు అయిందని కానీ భవనం లేదని కావున 132/33కేవీ సబ్ స్టేషన్ ఆవరణలో కోటి రూపాయలతో డీఈ కార్యాలయ భావన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ధర్మసాగర్ మండలం రాయగూడెంలో 33/11కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయిందని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకుండా జనగామ జిల్లాలో 222/132కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో మహిళా కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 10లక్షలు.

రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లిలో మహిళా కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 5లక్షలు. రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ లో ఎస్సి కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 10లక్షలు. రఘునాథపల్లి మండలం కోడూరులో కుర్మ కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 3.75 లక్షలు. లింగాలఘనపూర్ మండలం చీటూరులో ఎస్సి కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 10లక్షలు.రఘునాథపల్లి మండలం ఫతేషాపూర్ లో ఎస్సి కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 10లక్షలు.జఫర్ గడ్ మండలం కొనాయిచలంలో ఎస్సి కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 10లక్షలు.జఫర్ గడ్ మండలం రఘునాథపల్లిలో గౌడ కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 10లక్షలు, ముదిరాజ్ కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 5లక్షలు. చిల్పూర్ మండలం మల్కాపూర్ లో ఎస్సి కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 16లక్షలు. జఫర్ గడ్ మండల కేంద్రంలో సముద్రాల రమేష్ ఇంటి నుండి కుమారస్వామి ఇంటి వరకు సిసి రోడ్ నిర్మాణానికి 3.70లక్షలు, ఆర్ అండ్ బీ రోడ్డు నుండి సముద్రాల నర్సయ్య ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 5లక్షలు మంజూరు అయినవి. కుడా ద్వారా పెద్ద పెండ్యాల గ్రామంలో కోటి 76లక్షలతో రోడ్ వైడెనింగ్, సిసి రోడ్డు చేపట్టనున్నట్లు తెలిపారు. జి డబ్ల్యూ ఎంసీ నుండి ఉనికిచర్ల మరియు రాంపూర్ లలో 80లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ జిఎస్ నిధుల ద్వారా గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

మొత్తం సుమారు 18కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఈ రోజు ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.హరీష్ రావు, కేటీఆర్ లు అధికారం కోల్పోయి అక్కసుతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ధాన్యం కొనుగోలు జరగడం లేదు, బోనస్ అందడం లేదు అని దుష్ప్రచారం చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. హరీష్ రావు, కేటీఆర్ లు జనగామకు నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ రైతు సంక్షేమానికి కృషి చేస్తుంటే బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు దివాలకోరు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హరీష్ రావు బోనస్ బోగస్ అయిందని మాట్లాడుతున్నారని బోనస్ బోగస్ కాలేదని, బోనస్ అనేది సార్థకం అయిందని, నిజం అయిందని అన్నారు.

కేవలం ప్రజలను అయోమయానికి గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలు వీలైతే అభివృద్ధిలో భాగస్వాములు కావాలని హితవు పలికారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చి ఏడాది గడవక ముందే ప్రతిపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఏద్దేవా చేశారు. వయనాడ్ లో 4లక్షల పైచిలుకు మెజారిటీతో భారీ విజయం సాధించిన ప్రియాంక గాంధీ కి శుభాకాంక్షలు తెలిపారు. ప్రియాంక గాంధీ గెలుపుతో కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి ఛైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, బూర్ల శంకర్, పోగుల సారంగపాణి, దిలీప్, గడ్డమీది సురేష్, కొలిపాక సతీష్, రజాక్ యాదవ్, బెల్లెపు వెంకట స్వామి, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

ఎస్ .ఆర్ .ఆర్

అధినేత శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి ,నవంబర్ 24, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం కేశవపురం గ్రామం ఇదుల తండా కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన బిడ్డ అనిత కూతురు మీనాక్షి అనారోగ్యంతో వరంగల్ ఎం.జి.ఎమ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అక్కడ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించవలసిందిగా ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి .తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ కు ఆదేశించడం జరిగింది.తక్షణమే స్పందించి ఆపరేషన్ చేయించి మెరుగైన చికిత్స అందించడం జరిగింది.ఎస్సార్ .అర్.ఫౌండేషన్ చైర్మన్, పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందించడం జరిగింది.తెలంగాణరాష్ట్ర ఎస్ టి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు& ఎస్సార్.అర్.అర్. ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్ నాయక్,గిరిజన సంఘ నేతలు శ్రీధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచి జనసేనాని

*జనసేన పార్టీ

ఇంచార్జ్ గాదె పృథ్వి



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, నవంబర్ 24 ( ప్రజాజ్యోతి ) :** జాతీయ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెరగని ముద్ర వేసి దేశానికి దిక్సూచి అయ్యారని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో యన్డిఎ మహాయుతి కూటమి అభ్యర్థుల తరుపున జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం చేసి ప్రచారం చేసిన అన్నీ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించారని పేర్కొన్నారు. మహారాష్ట్ర రాజకీయ చరిత్రలోనే బీజేపీ ఎప్పుడు గెలవని స్థానాల్లో కూడా అభ్యర్థులను గెలిపించి జాతీయస్థాయిలో రికార్డు సృష్టించారని తెలిపారు. పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యూహలతో దేశం మొత్తం జనసేన వైపు చూస్తుందన్నారు. జాతీయ రాజకీయాల్లో అధినేత పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో జనసేన బలమైన పార్టీగా మారబోతుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాజకీయాల్లో కూడా జనసేన చురుకైన పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణలో ప్రజల తరుపున జనసేనపార్టీ పోరాడుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ ఆరు గ్యారంటీల అమలుకై జనసేన పోరాటానికై సిద్దమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు మహమ్మద్ రజాక్, మునిగాల పవన్, భాషబోయిన సమ్మయ్య, అక్కెనపల్లి సాయి, గ్యార బన్నీ, సంజయ్, ఉస్సన్ తదితరులు ఉన్నారు.

# ఏబిసిడి వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయాలి



* మిద్దెపాక రవీందర్ మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు

**వర్ధన్నపేట నవంబర్ 24 (ప్రజా జ్యోతి ):** ఏబిసిడి వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ ఎందుకు సస్పెండ్ చేయడం లేదని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ , తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను నరసయ్య లు విమర్శించారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టులో ఆగస్టు 1న తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కొంతమంది ఏబిసిడి వర్గీకరణను అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా ఏబిసిడి వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని చేపడుతూ మాల మాదిగల మధ్య చిచ్చులు పెడుతున్నారు. స్వయంగా అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామని ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు దాన్ని అడ్డుకోవాలని చూస్తున్నప్పటికీ మరి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారిని హెచ్చరించకుండా సస్పెండ్ చేయకుండా ఉండడం అనేది విడ్డూరంగా ఉందని వారన్నారు. అధిష్టానం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని కాదని ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిని కనీసం కూడా హెచ్చరించకపోవడం ఆందోళనగా ఉందన్నారు. ఏది ఏమైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండాలని రాష్ట్రంలో ఉన్నటువంటి మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని వారు కోరారు. కాదని మాలలు చేసే ఒత్తిడిలో మాదిగలకు అన్యాయం చేస్తే భవిష్యత్తులో మాదిగల చేతిలో వచ్చే స్థానిక ఎన్నికలతో పాటు అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నష్టపోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మాస్ రాష్ట్ర నాయకులు జన్ను రాములు, టీ ఎం ఆర్ పి ఎస్ నాయకులు మరుపట్ల అంజయ్య, మాస్ నాయకులు మారపల్లి ఎల్లయ్య, చంద్రమౌళి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మామిండ్ల చంద్రయ్య , తూల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు దారి ఇచ్చిన దాత

దాతను సన్మానించిన ప్రత్యేక అధికారి విజయ సాగర్

**వర్ధన్నపేట నవంబర్ 24 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు దారి లేకపోవడంతో కట్ర్యాల - కొత్తపెల్లి రహదారి నుండి పాఠశాలకు కట్ర్యాల గ్రామస్తుడైన నాంపల్లి మల్లేశం తన సొంత భూమి నుండి వారి తల్లిదండ్రులయిన వెంకటమ్మ, వీరమల్లు ల జ్ఞాపకార్థం వారి పేర్ల మీద దారికి భూమిని దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం రోజున కట్ర్యాల గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో గ్రామస్తుల సమక్షంలో గ్రామ ప్రత్యేక అధికారి, వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్ భూమి దాత అయిన నాంపల్లి మల్లేశంను అభినందించి శాలువా తో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విజయ సాగర్ మాట్లాడుతూ... మేము గ్రామ ప్రత్యేక అధికారిగా గ్రామాన్ని సందర్శించినప్పుడు పాఠశాలకు దారి లేదనే విషయం తెలుసుకొని నాంపల్లి మల్లేశంను సంప్రదించి పాఠశాలకు దారి ఇవ్వవలసిందిగా కోరగా వెంటనే స్పందించి తన తల్లిదండ్రుల పేరు మీద దారి ఇస్తనని ముందుకు వచ్చి భూమి దానం చేయడం చాలా సంతోషమైన విషయమని, గతంలో కూడా గ్రామ అభివృద్ధి పనులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన వారిని కూడా అభినందిస్తూ ఇంకా కూడా గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తోడ్పాటును అందించాలని కోరుకుంటూ ఈ సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, దేవాలయం చైర్మన్ కట్ట వెంకటయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి, నాంపల్లి రవీందర్, బండారి సతీష్,ఎండి అక్బర్,దొమ్మటి రాము, ముత్యాల కొమ్మలు, మహిళా నాయకురాలు తీగల సునీత,బీఆర్ఎస్ నాయకులు తీగల సమ్మయ్య, బైరి కుమారస్వామి, గుజ్జ రవీందర్ రెడ్డి,అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క

**ఏటూరు నాగారం, నవంబర్ 24 (ప్రజా జ్యోతి)** ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపెల్లి గ్రామంలో మసీద్ దగ్గర నుండి పెట్రోల్ బంక్ వరకు నేషనల్ హైవే రహదారి లో సెంట్రల్ లైటింగ్ ను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కలెక్టర్ టీఎస్ దివాకర్తో కలిసి ప్రారంభించారు.అనంతరం డివైడర్ మధ్యలో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా మైలారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

* 2002 -2003 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు.



**రాయపర్తి, ప్రజా జ్యోతి:** మండలంలోని మైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2002 -2003 విద్య సంవత్సరం లో పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరై ఆడి ,పాడి తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు ఆడి పాడి సంతోషాలతో గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు జిఎస్ ఆనంద్, కొల రాజు ,నవీన్, హరికృష్ణ ,ప్రవీణ్, వీరన్న, నాగరాజు, సునీత, మంజుల, స్వప్న, జ్యోతి రాణి స్పందన, ఉపాధ్యాయులు వెంకటరమణ, ఉప్పల్ రెడ్డి, భద్రయ్య, కొమురయ్య మీనా, వీణ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర




**ఏటూరు నాగారం, నవంబర్ 24 ,(ప్రజాజ్యోతి)** ఏటూర్ నాగారం మండలం లోని చిన్న బోయినపల్లి,తాడ్వాయి గ్రామాల మధ్య అడవిలో రోడ్ ప్రమాదంలో గాయపడిన గుర్తు తెలియని వ్యక్తిని మంత్రి సీతక్క మండల కాంగ్రెస్ బృందం ద్వారా హుటాహుటిన ఏటూరునాగారం ప్రభుత్వ హాస్పిటల్ కు కలెక్టర్ వాహనంలో తరలించారు.వివిధ కార్యక్రమాల లో పాల్గొనడానికి ఏటురునాగారం వస్తున్న మంత్రి సీతక్క మార్గమధ్యలో రహదారిపై బైకు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని చూసి తమ కాన్వాయ్ ని ఆపారు అనంతరం చికిత్స కోసం అతన్ని కలెక్టర్ వాహనంలో ఏటూరు నాగరంలోని సిహెచ్ సి కి తరలించారు. మెరుగైన చికిత్స అందించి బాధితుల వివరాలు తెలుసుకొని వారి కుటుంబానికి తెలియజేయాలని అధికారులకు సూచించారు.

## మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం



**ఏటూర్ నాగారం,నవంబర్ 24 (ప్రజా జ్యోతి)** ఏటూరు నాగారం లోని గిరిజన భవనం లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరం ను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సీతక్క వెంటా జిల్లా కలెక్టర్ దివాకర, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనపై గ్రామాల్లో కళాజాత

**మరిపెడ,నవంబర్24(ప్రజాజ్యోతి):** మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి బండ వెంకన్న కళాబృందం.ఈ కార్యక్రమంలో కళాకారులు కొమిరె వెంకన్న, మిట్టగడుపుల భరత్, కందుకూరి అనిల్, వంగూరి శ్రీనివాస్ రావు,పోతురాజు అశ్విని,చెడుపాక కవిత,ఈసం సింధూజ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీ

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: నల్లగొండ జిల్లా టిఎస్ యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.




జిల్లా అధ్యక్షులుగా బక్క శ్రీనివాస చారి, కార్యదర్శిగా పెరుమల్ల వెంకటేశం, ఉపాధ్యక్షులుగా నర్రా శేఖర్ రెడ్డి, బదుగు అరుణ, కోశాధికారిగా వద్య రాజు ను ఎన్నుకున్నారు. కాగా నూతన కమిటీకి టీఎస్ యుటిఎఫ్ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## మెడికల్ షాపుల అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక

మునగాల నవంబర్ 24 (ప్రజా జ్యోతి):- మునగాల మండల వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల కమిటీ అందరూ కలిసి



మునగాల మండల కేంద్రానికి చెందిన అమరగాని సుమన్ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ షాపుల యజమానుల యొక్క సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఆయన అన్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన సుమన్ ను డాక్టర్ బాబు (స్నేహ శృతి క్లినిక్), డాక్టర్ యార్లగడ్డ బిక్షం, సైదిరెడ్డి, నరసింహారావులు శుభాకాంక్షలు తెలిపారు.

## రజక సంఘం మండల అధ్యక్షుడిగా నర్సయ్య

గరిడేపల్లి,నవంబర్ 24(ప్రజా జ్యోతి): రజక సంఘం మండల అధ్యక్షుడిగా నర్సయ్య ఎన్నిక. ఆదివారం సూర్యాపేట జిల్లా



గరిడేపల్లి మండలం తాళ్ళ మల్కాపురం గ్రామానికి చెందిన కొమ్మరాజు నర్సయ్య ని మండల రజక సంఘం అధ్యక్షుడిగా నియమించినట్లు హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్మరాజు లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రజక సేవా సంఘం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తిచేసుకుని పలు సమస్యలపై పోరటం చేసి పరిష్కారానికి అవిశ్రాంత కృషి చేశానన్నారు. తనపై నమ్మకంతో ఇట్టి బాధ్యత అప్పగించిన రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ రజక నాయకులందరకు నరసయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మరాజు వెంకటేశ్వర్లు,నరేష్,గోపాలం రాములు,అంజయ్య, మంగళగిరి నాగరాజు మంగళగిరి సైదులు, రామకృష్ణ,వెంకన్న,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాల ధారణ అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

మునగాల నవంబర్ 24 (ప్రజా జ్యోతి):- మునగాల మండల కేంద్ర శివారులోని శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి



ఆలయంలో 41 రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం 165 మంది స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు తడకమళ్ళ శ్రీనివాస్ తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి సూర్యప్రకాష్ - రమ్య దంపతులు, గాదా లోకేష్ నాయుడు (తిమ్మారెడ్డి గూడెం), వల్లోజు వెంకటమ్మ కుమారుడు వెంకటకృష్ణ-జానకి దంపతులు, సారెడ్డి శ్రీనివాసరెడ్డిలు సహకరించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి సహకరించి దాతలుగా ముందుకు రావాలని ఆయన కోరారు.


## పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలి :బిసి నేత లింగంగౌడ్




మిర్యాలగూడ, నవంబర్ 24,( ప్రజాజ్యోతి ): నేటి నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీసీలు చేస్తున్నటువంటి న్యాయమైన డిమాండ్లను బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. మెజారిటీగా ఉన్నటువంటి బీసీల మనోభావాలను గౌరవించాలని, బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన అన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని లింగం గౌడ్ కోరారు.

# సమస్యల రోగంలో.. పల్లె దవాఖాన..!

### వైద్యులు రారు.. సిబ్బంది ఉండరు




- లక్షల్లో జీతం తీసుకుంటూ విధులకు డుమ్మా
- గ్రామీణలకు అందని వైద్యం
- నిర్లక్ష్యాన్ని క్యాష్ చేసుకుంటున్నా వైద్య శాఖ అధికారులు..!
- నిర్లక్ష్యపు వైద్య సేవలతో ప్రభుత్వానికి మచ్చ
- తెస్తున్న వైద్యులు, సిబ్బంది
- కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపితేనే కానీ నయం కాని రోగం



**అసలే వ్యాధుల కాలం.. సీజనల్ వ్యాధులతో ప్రజలు విలవిలలాడుతున్నారు. జ్వరాలు, ఒళ్ళు నొప్పులు, వాంతులు, విరేచనాలు, ఇలా అనేక వ్యాధులతో బాధపడుతున్న పేదలకు ప్రభుత్వ ఆసుపత్రులే దిక్కు. కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్య చికిత్సలు పొందే ఆర్థిక స్తోమత లేని పేదలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళుతూ ఉంటే అక్కడ నాడి పట్టి చూసి వైద్యం అందించేవారు కరువైపోయారు. ప్రభుత్వం నుండి లక్షలకు లక్షలు జీతాల రూపంలో నగదు అందుకుంటూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాల్సిన వారు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే ప్రభుత్వాసుపత్రులకు రాకపోయినా వచ్చినట్లుగా మాయతంత్రాలు ప్రదర్శిస్తున్నారు. ఈ కోవలోనే నల్లగొండ జిల్లాలో పీహెచ్సీలు, పల్లెదవకణలు ఉన్నాయని చెప్పవచ్చు. ఇక్కడ విధులు నిర్వహించే వైద్యులు, సిబ్బంది రాకపోవడంతో అక్కడ విధి నిర్వహణలో ఉండే సిబ్బందే దిక్కు అవుతున్నారు. ఇలా వీరి నిర్లక్ష్యపూ రోగం ముదిరి, ముదిరి పెద్ద రోగంగా మారినా వారికి చికిత్స చేయాల్సిన ఉన్నతాధికారులు వారి నిర్లక్ష్యాన్ని క్యాష్ చేసుకుంటున్నారన విమర్శలు వస్తున్నాయి. ఈ పెద్ద రోగం పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపితే తప్ప రోగం నయం కాదన్నా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

**వైద్యుల బాటలోనే సిబ్బంది..**

పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కొండంత భరోసా కలిపిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది. పట్టణాలతో సమానంగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవ అందించాలన్న సదుద్దేశంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాలను ఏర్పాటుచేసి రోగులకు మెరుగైన వైద్య సేవల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంపొందించే బృహత్తర చర్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్నాయి. మౌలిక సదుపాయాలు, సరిపడ వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేస్తూ లక్షల రూపంలో నెలసరిగా ఒక్కొక్క పీహెచ్సీకి కోట్లలో ప్రజాధనాన్ని అందజేస్తున్నారు. అయితే కొందరు వైద్యులు, సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రులకు చుట్టపు చూపుగా వస్తున్నారు. పేద ప్రజలు వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రికి వస్తే ఇక్కడ ఎవరూ ఉండరు. మీకు ప్రైవేటు ఆసుపత్రులే దిక్కు అన్నట్టు వ్యవహరిస్తూ పట్టించుకునేవారు కరువైపోయారు. నల్లగొండ జిల్లాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవకణాలలో రోగులకు సరైన వైద్యం అందడం లేదనే విమర్శలు కొంతకాలంగా వ్యక్తమవుతున్నాయి. ఎంతమంది చెప్పినా మేము మారము.. ఇలాగే ఉంటామంటూ విధి నిర్వహణలో అలసత్వం వహిస్తూ రోగులకు వైద్యం అందకుండా చేస్తున్నారు. ఇక వైద్యుల బాటలోనే తాము నడుస్తామంటూ అక్కడ పనిచేసే సిబ్బంది ఇదే తరహాలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఈ నిర్లక్ష్య పు రోగం నల్లగొండ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాలలో పెద్ద రోగంగా మారిపోయింది.

**195 పల్లె దవకణాలు.. 34 పిహెచ్సిలు..**

నల్లగొండ జిల్లాలో 257 ఆరోగ్య ఉపకేంద్రాలు, 34 పిహెచ్సిలు ఉన్నాయి. వాటిలో 195 పల్లె దవకణాలుగా మార్పు చెందాయి. అయితే 195 పల్లె




దవఖానాలలో సుమారు 60కి పైగా పల్లె దవఖానాలలో వైద్యులు ఉండగా మిగతా వాటిలలో ఎమ్ ఎల్ హెచ్ పి లు విదులు నిర్వర్తిస్తున్నారు. అయితే ఈ పల్లె దావకానాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు 12 రకాల వైద్యసేవలు అందించాల్సి ఉంది. అయితే వాటికి తాళాలు వేసినా దిక్కు లేకుండా పోతుంది. జిల్లా వ్యాప్తంగా ఇదే తంతు కొనసాగుతోంది.

**పర్యవేక్షణ కరువు..**

పల్లెదవాఖానా నిర్వాహణపై సంబంధిత వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. దవాఖానాలను సరైన సమయానికి తీయడం లేదని, తీసిన మధ్యాహ్న 12 గంటల వరకే మూసి వేస్తున్నారని, వైద్యులు సకలంలో హాజరు కావడం లేదని మండి పడుతున్నారు. పర్యవేక్షించాల్సిన సంబంధిత వైద్యాధికారులు, జిల్లా వైద్యశాఖ అధికారి తూతు మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తుండడంతో ఎక్కడా పల్లె దావకణాలు సక్రమంగా పనిచేయడం లేదని విమర్శిస్తున్నారు. పల్లె దవాఖానాల్లో రోజువారీగా వైద్యులు అందుబాటులో ఉంటారని, పీహెచ్సీలో అందే విధంగానే 12 రకాల వైద్యసేవలు అందుతాయన్న విషయం ఆయా గ్రామాల ప్రజలకు తెలియదంటే వైద్యుల తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొందరు వైద్యులు నెలకు కేవలం మూడు, నాలుగు రోజులు మాత్రమే వచ్చి రోజూ హాజరవుతున్నట్లు సంతకాలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పల్లెదవాఖానాలపై ప్రజలకు అవగాహన కల్పించక పోవడం వాటి నిర్వాహణపై జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని, దీంతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే వైద్య సిబ్బంది నిర్లక్ష్యాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని అధికారులు చక్కదిద్దాల్సింది పోయి, క్యాష్ చేసుకుంటూ ప్రభుత్వానికి మచ్చ తెస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

**ఒక్కరోజు కూడా సంతకం చేయలే..!**

నల్లగొండ జిల్లా లోని ఓ మండలానికి చెందిన పల్లె దవఖాన శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయం అయిన తెరుచుకోకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. వైద్య సేవల కోసం వచ్చిన రోగులు దవకాణ మూసి ఉండడంతో వైద్య సేవలు అందకుండానే తిరిగి వెనక్కి వెళ్లిపోయారు. వైద్యుల తీరుపై స్థానికులు మండి పడుతున్నారు. ఇక్కడ మరో విశేషమేంటంటే ఈ పల్లె దవాఖాన లో ఎమ్ ఎల్ హెచ్ పి గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ఓ అధికారిని గత పది రోజులుగా ఒక్కరోజు కూడా హాజరు రిజిస్టార్ లో సంతకం చేయకపోవడం గమనార్హం. ఇదే కాకుండా జిల్లాలోని మరో మండలంలో ఓ పి హెచ్ సి కి చెందిన వైద్యాధికారిని వారంలో కేవలం రెండు రోజులు మాత్రమే విధులకు హాజరవుతూ సంతకాలు చేసుకుంటుందని ఆ మండలానికి చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయాలన్నీ జిల్లా వైద్యశాఖ అధికారులకు తెలిసినా పట్టింపులు కరువయ్యయని జిల్లా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అందించాల్సిన వైద్యసేవలివే..**

గర్భిణులు, పిల్లలకు బుధ, శనివారాల్లో వైద్యాధికారి పరీక్షలు నిర్వహించి అవసరమైన టీకాలు వేయాలి. కేన్సర్, మధుమేహం, రక్తపోటు బాధితులకు ఇక్కడే పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వాల్సి ఉంది. నవజాత శిశువులకు, కౌమార దశ పిల్లలకు, వృద్ధులకు ప్రత్యేక సేవలు అందించాల్సి ఉంది. పల్లె దవాఖానా పరిధిలోని కుటుంబ నియంత్రణ పాటించేలా అవగాహన కల్పించాలి. చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు, కంటి సమస్యలకు పరీక్షలు, చికిత్స అందించే ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. మానసిక ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి వారి స్థితిని బట్టి సంబంధిత ఆస్పత్రికి సిఫార్సు చేస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు, కార్యక్రమాలను అమలు చేయాల్సి ఉంటుంది.

**అందుబాటులోకి రాని డిఎంహెచ్ఓ..**

విషయంపై వివరణ కోరడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ను ఫోన్ లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

**కలెక్టర్ మేడమే రోగం నయం చేయాలి...**

జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు చేసిన నిర్లక్ష్యపు పెద్ద రోగపు జబ్బుకు మందు వేసి నయం చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ శ్రద్ధ చూపితే పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని, ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని పేర్కొంటున్నారు. మరి జిల్లా కలెక్టర్ ఏ విధంగా వైద్య ఆరోగ్యశాఖను చక్కదిద్దుతారో వేచి చూద్దాం.

## సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైనది:రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క

### డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి

యాదాద్రి భువనగిరి, నవంబర్ 24(ప్రజాజ్యోతి) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప



ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార ఒడ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి పెట్టిందని , అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడు తూ డేటా ఎంట్రీ గురించి మాట్లాడుతూ సేకరించిన సర్వే వివరాలను పక్కాగా ఆన్లైన్ లో నమోదు చేసేందుకు సరిపడా డేటా ఎంట్రీ ఆపరేటర్ లను తీసుకోవడం జరిగిందని జిల్లా, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లో సర్వే వివరాలు పక్కాగా నమోదు అయ్యేలా తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. స్కూల్ లలో,హాస్టల్ లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశాలు జారీ చేయడం తో పాటు, జిల్లా లో ఉన్న అన్ని హాస్టల్ లో పాఠశాలలో విద్య తో పాటు విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందేలా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

## ముస్లిం మైనారిటీ ల ఆధ్వర్యంలో గ్రంధాలయ చైర్మన్ కు ఘన సన్మానం

భువనగిరి,నవంబర్ 24(ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ ఎన్నికైన ఎండీ అవేజుర్రహేమాన్ చిస్తీ కి యాదాద్రి జిల్లా ముస్లిం మైనారిటీ ల ఆధ్వర్యంలో గజమాలతో,శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం మిఠాయి లు తినిపించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా డీసీసీ



ప్రధాన కార్యదర్శి మజహర్,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భువనగిరి నియోజకవర్గం,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర చరిత్ర లోనే ముస్లిం మైనారిటీ అభ్యర్థికి ఇంత పెద్ద పదవి రావడం నిజంగా సంతోషదగ్గ విషయమని అన్నారు. అలాగే కష్టపడిన వారికి ఖచ్చితంగా పదవులు వస్తాయని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ కి కష్టపడి పని చేయాలనీ అన్నారు. అలాగే గ్రంధాలయం అభివృద్ధి కి కృషి చేయాలనీ నూతన చైర్మన్ అవేస్ కు సూచించారు. ఈ కార్యక్రమం లో దళిత మైనారిటీ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బట్టు రామ చంద్రయ్య,సీనియర్ నాయకులు,షరీఫ్,సలీం ముల్తాని,రాషెద్,సలావొద్దీన్ అతహర్,లయీక్ అహ్మద్ ఎండీ ఇంతియాజ్ యూనుస్, హనీఫ్ పప్పు,సిద్దిఖ్ హాఫీజ్, వసీమ్ మన్సూర్ జలీల్, సుజావద్దీన్ యూసుఫ్ సమీర్, ఆమెర్ అమానతుల్లా సాదిక్ పాషా జుబెర్,సల్మాన్ జబ్బార్ యూసుఫ్,హనీఫ్ సాయి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు...

### -నాంపల్లి మండల సమైఖ్య అధ్యక్షురాలు గాలెంక ఇందిర,

నాంపల్లి,నవంబర్,24(ప్రజా జ్యోతి): ఇందిరా మహిళా శక్తి కింద పాడి పశువులు, పెరటి కోళ్ల పెంపకం, ప్రోత్సహిస్తూ రుణాలు అందిస్తున్నారని నాంపల్లి మండల సమైఖ్య అధ్యక్షురాలు జి ఇందిర అన్నారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ వివో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొత్తగా మహిళా సంఘ సభ్యులను సంఘంలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు, యూనిఫాముల తయారీ, బ్యాంకు లింకేజీ కార్యక్రమం, ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, కొత్త సంఘ



సభ్యులకు శిక్షణ,పొదుపు, రుణాలు, వాటి లాభాలను వివరించి చైతన్యం చేస్తానన్నారు. సంఘంలో చేరిన మహిళలకు ప్రభుత్వం ప్రమాద బీమా రూ. 10 లక్షల అంగవైకల్యం, రూ. 5 లక్షల సహజ మరణం రూ. 2 లక్షల రుణబీమా రుణాలు తీసుకున్న మహిళా సంఘ సభ్యురాలు మరణిస్తే లోన్ మొత్తం మాఫీ అవుతుందని అన్నారు. వ్యవసాయానికి 100% రుణమాఫీ పథకాలు ఉన్నాయన్నారు. నాలుగు ఎకరాలు ఉన్న మహిళా సంఘ సభ్యుకు సోలార్ ప్లాంట్ ప్రభుత్వ ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివికె సంతోష, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్స్ పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు!



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం విచ్చల విడిగా కొనసాగుతోంది. ముఖ్యంగా బోధన్ ప్రాంతంలో ఈ పరిస్థితి మరింత ఎక్కువగా ఉంటోంది. అని సమాచారం ఈ ప్రాంతానికి చెందిన ఇద్దరిని తాజాగా నార్కోటిక్ పోలీసులు అదుపులోకి తీసుకోవడం ఈ విషయాన్ని బలపర్చుతోంది. ఆదివారం ఉదయం సాలూర మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తిని, బోధన్ పట్టణ వాసిని అరెస్టు చేసినట్లు సమాచారం. వీరిని లోతుగా విచారిస్తే.. మత్తు పదార్థాలు ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయి.. దీని వెనుక ఎవరెవరున్నారనే విషయం తేలనుంది.


## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఎస్ | 8712686112 |
| ఎమ్టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్బి కంట్రోల్ అండ్డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేదలకు వరం

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.**



**రెంజల్, నవంబర్ 24(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి సంబంధించిన 59 మంది లబ్దిదారులకు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకాలు పేదలకు వరమని తెలియజేశారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ ఎరుగని రీతిలో ఇప్పుడున్న ప్రభుత్వం పనిచేస్తుందని అలాగే ఎన్నో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులు చెయ్యడానికి సిద్ధంగా ఉందని సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా ఆడవారికి ఉచిత బస్సు మరియు ఉచిత కరెంటు ఉచిత గ్యాస్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు పేదవారికి అందించిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ధీమా వ్యక్తం చేశారు. మరియు భూమిలేని నిరుపేదలకు కూడా రాబోయే కాలంలో సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వడానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు. అనంతరం వీరన్న గుట్ట తండాలోని నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతీ భవనం 20 లక్షల రూపాయలతో నిర్మితమైతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. మరియు బోర్గం, మౌలాలితాండా గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజా రెడ్డి, తహేర్ బిన్ హందన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, ఆర్ఐ రవి కుమార్, మండల నాయకులు జావీదోద్దీన్, నితిన్, సాయి బాబ గౌడ్, సాయి రెడ్డి, ధనుంజయ్, రాములు, రవి, గణేష్, కార్తీక్, వెంకట్, మహేష్ గౌడ్, శ్రీకాంత్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



* బహుజన లెఫ్ట్ పార్టీ-(బిఎల్ పి) జిల్లా అధ్యక్షురాలు

* సబ్బని లత డిమాండ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ శివారు ప్రాంతాల్లో సర్వే నెంబర్ 168 ప్రభుత్వ స్థలంలో పేదలు గత సంవత్సరం కాలంగా గుడిసెలు వేసుకొని రాత్రి పగలు అక్కడే ఉంటున్నారని తెలిపారు. ఈరోజు బహుజన లెఫ్ట్ పార్టీ-(బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి నగర కమిటి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడానికి వెళ్తే కలెక్టర్ లేకపోవడంతో ఏవో కు వినతిపత్రం అందజేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ శ్రీ జీవన్ రెడ్డి గారు ఈ ప్రాంతంలో ఎన్నికల సభ ఏర్పాటు చేసి పేదలు గుడిసెలు వేసుకున్న స్థలం ప్రభుత్వానిది అయితే, ఇంటి స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇక్కడే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతామని వాగ్దానం చేశారని,గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు సంవత్సరానికి నియోజకవర్గానికి 3500 వందల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించినందునసర్వే నెంబర్ 168 లో పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మౌనిక,జీజాబాయి, సమంతా, వాణి, ఉషా, పద్మిని, చంద్ర గౌడ్, కిషోర్, రాజేందర్, శ్రీనివాస్ లతోపా ఇళ్ల స్థలాల పోరాట సభ్యులు పాల్గొన్నారు.

## టీఎన్జీఓ ఆధ్వర్యంలో షబ్బీర్ అలీకి సన్మానం



ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని టీఎన్జీఓ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ టీఎన్జీవో నూతన జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాశెట్టి సుమన్ కుమార్ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుమన్ కుమార్ ఉద్యోగుల సమస్యలపై చర్చించగా షబ్బీర్ అలీ సానుకూలంగా స్పందించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్రభాద్యులు పోల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుడికందుల సంజీవయ్య, కోశాధికారి టి.దినేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్,ఉమా కిరణ్, ప్రకాష్, జాన్ వెస్లీ, శశికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలు





**రామారెడ్డి నవంబర్ 24(ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో వెలసిన అతి పురాతనమైన పవిత్రమైన మహా పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా వీరాజిల్లుతున్న ఏకైక క్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి వారి జన్మదిన బ్రహ్మోత్సవాల ముగింపులో భాగంగా అంగరంగ వైభవంగా ఇరు గ్రామాలలో ప్రధాన వీధుల గుండా రథోత్సవం నిర్వహించారు.బ్రహ్మోత్సవాలలో స్థానిక ప్రజలే కాకుండా వివిధ జిల్లాల నుండి భారీ సంఖ్యలో భక్తులు స్వామి వారి సేవకు పాత్రులయ్యారు. జంగం ప్రభు స్వామి, జంగమ పంతులు,భక్తులు, అగ్నిగుండాలలో పాల్గొని అగ్నిపై నడిచారు.అదేవిధంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ సిబ్బంది.వారు భారీ బందోబస్తు తో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా వైద్య సేవలను కూడా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ శర్మ, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బుర్ల ప్రభు రాంచంద్రం,జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ లక్ష్మణ్, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, స్వచ్ఛంద సేవకులు, విద్యుత్ సిబ్బంది. పలు గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ముగింపు రోజు భాగంగా బ్రహ్మాండంగాబ్రహ్మోత్సవాలను ముగించారు.

## హక్కుల రక్షణకు సంఘటితం కావాలి



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: పౌరుల హక్కుల రక్షణ ఉద్యమంలో మేధావులు, విద్యావంతులు, ప్రజలు భాగస్వాములు కావాలని మానవహక్కుల వేదిక పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె పాటి మాధవరావు అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన మానవ హక్కుల వేదిక జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రమేష్, జిల్లా అధ్యక్షుడు గంగులు, ప్రతినిధులు సరిత, అహ్మద్, అరుణ, రేఖ, మీన సహాని, మారుతి, అరుణ్, నరేందర్, న్యాయవాదులు సంగం, రమేష్, అన్వేష్, శ్రీనివాస్, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కి ఫిర్యాదు



**రామారెడ్డి నవంబర్ 24 (ప్రజా జ్యోతి)**గాంధీభవన్లో ఆదివారం ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పై ఆ నియోజకవర్గ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి ఫిర్యాదు చేశారు. పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేకుండా ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వం మీద ధర్నాలు రాస్తారోకోలు చేస్తుంటే కనీసం ఖండించడం కూడా లేకుండా అసలు స్థానికంగా ఉండకుండా ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి కూడా చేయలేని పరిస్థితిలో ఉంటూ అదే విధంగా క్యాంపు కార్యాలయంలో కనీసం జాతీయ జెండాని కూడా ఎగరవేయకుండా అవమానపరుస్తూ నియంత పాలన నిర్వహిస్తున్నారు. అని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో తన వ్యక్తిగత సిబ్బంది తో నాయకులను బెదిరిస్తున్నారని ఎమ్మెల్యే స్థానికంగా ఉండకుండా విదేశాలకు వెళ్తూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను నాయకులతో కాకుండా వ్యక్తిగత సిబ్బందితో పంచుతూ మమ్మల్ని అవమాన పరుస్తున్నారని ఫిర్యాదు చేస్తూ గత 20 ఏళ్లుగా పార్టీకి పనిచేస్తున్న వారిని కనీసం గుర్తించడం లేదని ఆవేదనతోఎవరన్నా ఎదురు మాట్లాడితే గూండాగిరి చేస్తూ దూషిస్తూ కొడుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో కనీసం ప్రోటోకాల్ పాటించకుండా ఒంటెద్దు పోకడలతో ప్రవర్తిస్తున్నాడని ఫిర్యాదు చేశారు.

## కేజీబీవీని తనిఖీ చేసిన డీఈవో



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా రు ద్రూర్ మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలను నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆదివారం సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం వంట గదిలో సామాగ్రిని, స్టాక్ రిజిస్టర్ ను పరిశీ లించారు. విద్యార్థులకు మంచి భోజనం, నాణ్యమైన విద్య అం దించాలని సూచించారు.

## వేణుగోపాల స్వామికి వెండి శఠగోపం వితరణ

**నాగిరెడ్డిపేట్, నవంబర్24(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో వెలిసిన వేణుగోపాల స్వామి ఆలయంకు గోపాల్ పేట్ గ్రామ వాస్తవ్యులు నంగునూరి సంతోష్ కుమార్ -శైలజ కుటుంబ సభ్యులు వారి తల్లి తండ్రులైన నంగునూరి పుల్లయ్య-కిష్టమ్మ జ్ఞాపకార్థంగా రూ.48వేలు విలువ చేసే వెండి శఠగోపం వితరణ చేశారు.ఆదివారం ఆలయ పూజారి భూమప్ప అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి అలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.



## ఏఆర్ కానిస్టేబుల్ యువతికి సన్మానం

* కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా



**ఎల్లారెడ్డి నవంబర్ -24( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ కట్టకింద తండాకు చెందిన యువతి మాలోత్ రేఖ ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగం పొంది ట్రైనింగ్ పూర్తి చేసుకొని గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా రేఖతోపాటు తల్లిదండ్రులను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ తండాలలో ఉన్న యువతి, యువకులు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగాలు సాధించాలన్నారు. మాలోత్ రేఖ ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని అలాగే ఉద్యోగ వృత్తిలో మచ్చలేని ఉత్తమ ఉద్యోగిగా ఎదగాలని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండవాసులు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ప్రజాజ్యోతి బోధన్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదివారం రెంజల్ మండలంలో పర్యటించారు. పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం రెంజల్లోని రైతు వేదికలో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్బిన్ హందాన్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, స్థానిక నాయకులు మోబిన్ ఖాన్ తదితరులున్నారు.

## 29న ఆశా కార్యకర్తల చలో ఢిల్లీ

ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ: ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజురోజుకూ నిత్యావసరాల ధరలు పెరుగుతుంటే ఆశా కార్యకర్తలు తక్కువ జీతాలతో, అధిక పనిభారంతో సతమతమవుతున్నారన్నారు. ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, వేతనం రూ.2,600 పెంచాలని వారు డిమాండ్ చేశారు.సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు సుకన్య, రమ, లావణ్య, రేవతి, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి లింగం పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కరంగా మారిన కరెంట్ తీగలు



**జహీరాబాద్, నవంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )** కక్కర్ వాడ సిద్దాపూర్ శివర్ మధ్యలో రైతులకు ఇబ్బంది కరంగా మారిన కరెంట్ తీగలు విద్యుత్ వైర్లు యమ పాశాలుగా మారుతున్నాయి. అన్నం పెట్టే రైతన్నకు మృత్యు గండంగా తయారవు తున్నాయి. నియంత్రికలు ప్రాణాలు తీస్తున్నాయి. నిత్యం ఎక్కడో ఒక చోట విద్యుత్ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వర్షాకాలంలో అయితే మరిన్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. పంట పొలాల్లో నుంచి వెళ్లే విద్యుత్ వైర్లు, చేతి కందే ఎత్తులో ఉన్న తీగలు, పక్కనే ఉంటూ భయపెట్టే నియంత్రికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో విద్యుత్ ఘాతాలతో రైతులు తరచూ ప్రాణాలు కోల్పోతున్నా, చర్యలు చేపట్టాల్సిన సంబంధిత అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే ఇందుకు కారణం. దయ చేసి వెంటనే ఉన్నతాధికారులు స్పందించి స్తంభాలు ఏర్పాటు చెయ్యాలని సుభాషరెడ్డి రవి సంగమేశ్వర్ రాజు సూరన్న అనే రైతులు కోరుతున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా బ్రెస్ట్ ప్రాక్టిసేస్

* ఐడెంటిఫైడ్ స్కూల్ హేడ్స్ టీచర్స్‌లో రేజింతల్ ప్రధానోపాధ్యాయురాలు



**జహీరాబాద్, నవంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )** ఎస్ఎల్‌పి ఎస్ సి ఈ ఆర్ టి తెలంగాణ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ ప్రాక్టిసేస్ ఐడెంటి ఫైడ్ స్కూల్ టీచర్స్ లో భా గంగా సంగారెడ్డి జిల్లా నుండి 14 పాఠశాలల ఉపాధ్యాయులను ఎంపిక చేయడం జరిగింది. సంగారెడ్డి జిల్లా నుండి ఎంపిక చేసిన 14 మందిలో న్యాల్ కల్ మండలం నుండి ప్రాథమిక పాఠశాల రేజింతల్ ప్రధానోపాధ్యాయులు సఫీయ సుల్తానా ఏంపికైనారు. ప్రాథమిక పాఠ శాల రేజింతల్ లో ఎన్నో విన్నూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ పాఠ్యాం శాలను నాటక రూపంలో వీడియో రూపంలో చేస్తూ విద్యార్థులకు ఆట పాటలతో చదువు నేర్పుతున్నారు. దీంట్లో భాగంగా నే వారి యొక్క విన్నూత్న బోధన పద్ధతులను గుర్తించి వారిని ఎస్ సి ఈ ఆర్ టి బెస్ట్ టీచింగ్ ప్రాక్టిసేస్ లో ఎంపిక చేయడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు మరియు సహ ఉపాధ్యాయులు మండల ఉపాధ్యాయులు అభినందించారు.

## మానవత్వం చాటిన రేగోడ్ ఎస్సై



**రేగోడ్:** నీరసంగా ఉన్న మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిపై రేగోడు ఎస్సై పోచయ్య మానవత్వం చాటారు. రేగోడ్ మండల కేంద్రంలో ఆదివారం విధి నిర్వహణలో భాగంగా పోలీస్ వాహనంలో వెళ్తున్న ఎస్సై పోచయ్యకు నీరసంగా ఉన్న మతిస్థిమితం లేని యువకుడు కనిపించాడు. వెంటనే తన వాహనాన్ని ఆపి మతిస్థిమితం లేని యువకుడి వద్దకు వెళ్లి తన వివరాలు అడిగే ప్రయత్నం చేయగా తన ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. తన పరిస్థితి అర్థం చేసుకొని పక్కనే ఉన్న పండ్ల షాపు నుండి పండ్లు, తన వద్ద ఉన్న వాటర్ బాటిల్ తీసుకొచ్చి ఇవ్వగా వాటిని తీసుకున్న మతిస్థిమితం లేని వ్యక్తి అమాయకంగా నమస్కారం చేసి తన కృతజ్ఞత చాటాడు. రోడ్డు పక్కన ఉన్న అనామాకులపై సైతం ఎస్సై పోచయ్య గమనించితనకు తోచిన సహాయాన్ని అందించడానికి స్థానికుల అభినందించారు. ఆయన వెంట కానిస్టేబుల్ శ్రీనివాస్, ఉమెన్ కానిస్టేబుల్ హంసవేణి ఉన్నారు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

* జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, నవంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్)** ఆదివారం పస్తపూర్ గ్రామంలోని అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో రామకృష్ణ రెడ్డి స్వామి వారి అధ్వర్యంలో , రవీందర్ రెడ్డి స్వామి 18వ మహా పడి పూజ సందర్భంగా నిర్వహించిన పడి పూజ కార్యక్రమనికి హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న శాసన సభ్యులు మాణిక్ రావు సీనియర్ నాయకులు నామ రవికిరణ్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పుర్షోతం రెడ్డి, రాజ రమేష్, అమిత్ కుమార్ నాగరాజ్, నరేష్ రెడ్డి, తదితరులు..గతంలో జహీరాబాద్ అయ్యప్ప స్వామి ఆలయం లో భక్తుల సౌకర్యార్థం, ఆలయ కమిటీ వారి విజ్ఞప్తి మేరకు, రూ.15 లక్షల నిధులను మంజూరు చేసిన మాజి రాష్ట్ర మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు కి & శాసన సభ్యులు కోనింటి మాణిక్ రావు కి ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని స్థానిక ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నీల రాజేశ్వర్, కమిటీ సభ్యులు, గురు స్వాములు, స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాలుగొన్నారు.

# ఎస్టీ విద్యార్థుల హాస్టల్‌అధ్వానం

* పెచ్చులూడిన స్లాబ్ పర్రెలుపడ్డ గోడలు
* చినిగిన దోమతెరలుపలిగిన బాత్ రూం డోర్లు
* నెలలు గడుస్తున్న తినే ప్లేట్లు,త్రాగే గ్లాసులు లేని పరిస్థితి
* డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి





**రాయపోల్ నవంబర్ 24 ప్రజా జ్యోతి** ఎస్టీ విద్యార్థుల హస్టల్ సమసస్యలు పరిష్కారంలో నిర్లక్ష్య,వివక్ష వైఖరి విడాలని ఆదివారం గజ్వేల్ ఎస్టీ హస్టల్ కు వెళ్ళిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్టీ హస్టల్ స్లాబ్ పెచ్చులూడంతో ఎప్పుడు వర్షం వచ్చిన పెచ్చులు మిదపడుతాయోనని వనుకుతూ నిద్రపొవల్సిన పరిస్థితి, దోమతెరలు లేక కిటికీలోంచి విషపురుగులు వచ్చి మలేరియా,డేంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాదులు వచ్చే ప్రమాదముందన్నారు.గత ఆరేడు సంవత్సరాలుగా విద్యర్థుల తరగతులు మారుతున్న ట్రంకు పెట్టలు మాత్రం మారక విరిగిన పెట్టలతో సర్దుకుంటున్న విద్యార్థులు,ప్రహరి గోడలేక పందులు,కుక్కలు,విష స్పర్పాలు స్వైరా విహరం చేస్తున్న పరిస్తుందన్నారు.విరిగిన బాత్ రూం డోర్లతో విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఒక వైపు రాష్ట్రంలో వాంకిడి గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యం పాలైన విద్యార్థిని 25 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్ పై కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి,నల్లగొండ జిల్లాలో పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్సపొందున్న తీరునారయణపేట్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ 50 మంది బెడ్డెక్కిన వైనం కనిపిస్తున్న ఈ ఎస్టీ హస్టల్ సమస్య పరిష్కరించడంలో నిర్లక్ష్యమెందుకో అర్థంకాని పరిస్థితిఈ సమస్యల పై గతంలో స్థానికి తశీల్దార్ కు ,ప్రజావాణిలో కాలెక్టర్ కార్యలయంలో పిర్యాదుచేసిన పరిష్కారం కాక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వేంటనే అధికార యంత్రాంగం స్పందించి హస్టల్ సమస్యలను పరిష్కారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# యథేచ్చగా మట్టి అక్రమ తవ్వకాలు



* అటవీ భూమిలోను అక్రమ మట్టి తవ్వకాలు
* పట్టించుకోకపోగా,చోద్యం చూస్తున్న అధికారులు
* జేబులో నింపుకుంటున్న బడా బాబులు

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** జెసిబి,టిప్పర్ల సహాయంతో యదేచ్చగా మట్టిని తరలిస్తున్నారు.మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ శివారులోని దోసలగుట్ట అసైన్డ్ భూమి లోంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు.నర్సాపూర్ నుంచి మెదక్ వైపు వెళ్లే మార్గంలో ప్రధాన రహదారి పక్కనున్న అసైన్మెంట్ భూమిని ఆనుకొని ఉన్న అటవి భూమిలో సైతం తవ్వకాలు చేపట్టి మట్టిని తరలిస్తున్నారు.ఈ వ్యవహారం కొన్ని నెలల నుంచి జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తిచూడడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాలని కోరారు.

**తహసీల్దార్ శ్రీనివాస్ వివరణ**

మట్టిని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఘటనా స్థలానికి వెళ్లే లోపే జేసీబీ,టిప్పర్లను అక్కడి నుంచి తప్పించారు.భూమిలో నుంచి మట్టిని పెద్ద మొత్తంలో తవ్వడాన్ని గుర్తించాము. ఆ భూమి అసైన్డ్ ల్యాండా,కాదా అని విచారిస్తామని తెలిపారు.అక్కడున్న ఓ వ్యక్తిని అడిగితే అది అసైన్డ్ ల్యాండ్ అని బదులిచ్చడని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా అసైన్డ్ భూమిలోనుంచి మట్టిని తరలించడం చట్టవిరుద్ధమేనన్నారు.

## జిల్లా స్థాయిలో తమ ప్రతిభను చాటిన పీచే రాగడ్ పాఠశాల విద్యార్థినిలు వెడ్డింగ్



**జహీరాబాద్, నవంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )** బాలల వైజ్ఞానిక ప్రదర్శన జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచే ర్యాగడి మండలం కోహిర్ విద్యార్థినిలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం ముగింపు సమావేశంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమంలో మా పాఠశాల విద్యార్థినిలు స్వాతి, స్నేహ, సీమ, భవాని, సన, శ్రీనిధి, సంజన, వైష్ణవి, సంధ్య, నందిని, డి భవాని, పి.జి వైష్ణవి ,పాల్గొనడం జరిగింద ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచేర్యాగడి ప్రధా నోపాధ్యాయులు పి సురేష్ అన్నారు. చక్కని కోలాట ప్రతిభను కనబరిచిన మా విద్యార్థినిలకు జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ మరియు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మెచ్చుకొని అభినందించారు అని అన్నారు. జిల్లా స్థాయిలో చక్కని కోలాట ప్రదర్శన ఇచ్చి అందరి మన్నలను పొందిన పాఠశాల విద్యార్థినులకు ప్రధానోపాధ్యాయులు అభినందిస్తూ ఇంతటి చక్కని కోలాటం ప్రదర్శించిన మా విద్యార్థినిలు మా పాఠశాలకు గర్వకారణం అని అన్నారు. కనుల విందుగా సాగిన కోలాట ప్రతిభను ఆలకించి సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్ మరియు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మెచ్చుకొని బహుమతిని ప్రధానం చేశారని అన్నారు. మా పాఠశాల విద్యార్థినిలకు చక్కని కోలాట ప్రతిభను నేర్పించిన పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ శ్రీ కె కృష్ణ కి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి విద్యార్థిని లతో ఎల్లవేళలా అందుబాటులో ఉండి విద్యతో పాటు నైతిక విలువలను నేర్పుతూ మరియు ఆటపాట,

సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనటా నికి ప్రోత్సహిస్తున్న మా పాఠశాల ఉపాధ్యాయులు ఎల్సి మేడం స్వాతి మేడం, గురు లింగయ్య, శ్రీ వలి సార్ పద్మయ్య సార్, శరణప్ప మరియు హెప్సిబా మేడం కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## సర్వే డేటా త్వరగా పూర్తి చేయాలి



**తొగుట నవంబర్24 (ప్రజా జ్యోతి):** అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ ) తోగుట మండలం లో స్పెషల్ క్యాంపైన్ డే సందర్భంగా ఆదివారం వెంకట్రావుపేట పోలింగ్ బూతులు 134.135 సందర్శించి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయంలో కులగణన సర్వే డేటా ఎంట్రీ పరిశీలించి తగు సూచనలు చేశారు. అలాగే కార్యాలయ సిబ్బందితో సమావేశమై డేటా త్వరగా ఎంట్రీ పూర్తి చేయాలి అని ఆదేశించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

సంభగ యాదగిరి, మమ్మద్ షాదుల్లా

**రాయపోల్ నవంబర్ 24 ప్రజా జ్యోతి :** అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన గొడుగుపల్లి నర్సయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇంద్రుప్రియల్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మహమ్మద్ షాదుల్లా, సంబగ యాదగిరి వారి కుటుంబాన్ని పరామర్శించి, 5,000 /- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడంలోనే ఆనందంగా ఉంటుందని వారు అన్నారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంభగ రాజేందర్, మేడ్చల్ నవీన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేసిన మంత్రి కొండా సురేఖ

* దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట నవంబర్24( ప్రజా జ్యోతి) :** మండలంలోని తుక్కపూర్, గుడికందుల గ్రామాలకు 30 లక్షల చొప్పున 55 లక్షలు రూపాయలు సీసీ రోడ్లకు నిధుల మంజూరుకై కృషి చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు ఆ గ్రామ నేతలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, గాంధరి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, కుంభం బాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, గ్రామకమిటి అధ్యక్షుడు బుర్రెకల స్వామి, నాయకులు చిక్కుడు ఉప్పలయ్య, గోపాల్, భాస్కర్, కర్ణాకర్, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, రాంరెడ్డి, నాగరాజ్, జక్కని కర్ణకార్ బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ
- వెంకటేశ్వర నర్సింగ్ హోమ్, కాంటినెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**చిన్నకోడూరు, నవంబర్ 24( ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేదలకు సేవచేయడం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ అన్నారు. ఆదివారం మండల పరిధి చంద్లాపూర్ లో వెంకటేశ్వర నర్సింగ్ హోమ్, కాంటినెంటల్ ఆస్పత్రి వారి సహకారంతో యాళ్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్య శిబిరానికి అపూర్వ స్పందన వచ్చింది. ఉచిత వైద్య శిబిరంలో 2డీఈకే, ఫ్యాబ్రోస్కాన్, ఈసీజీ, షుగర్, బీపీ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినట్టు జనరల్ ఫిజీషియన్ యంసాని సందీప్, మహిళ సర్జన్ యంసాని మౌనిక, కార్డియాలజిస్ట్ డా. మెరుగుమాల వంశీ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూరగోని రవి, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## భక్తులతో రద్దీ నెలకొన్న శ్రీ నల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 24** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలో ని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వందలాదిగా భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం నూతన వస్తువులు సమర్పించారు భక్తులకు ఆలయ పూజారి శివప్ప రాజేష్ శర్మ తీర్థప్రసాదాలు అందించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో రంగారావు జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

## హనుమాన్ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 24** మండలం పరిధిలోకి సలబత్ పూర్ పంచాయతీ పరిధిలో కొత్తపల్లి గ్రామములోని స్థానిక హనుమాన్ మందిరములో కార్తీక మాసం సందర్భంగా ఇస్లావత్ రవీందర్ నాయక్ దంపతుల ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతములు, ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ ఆ భగవంతుని దయ వల్ల అందరూ బాగుండాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు తాండవాసులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ



**చిన్నాకోడూర్,నవంబర్ 24 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా కన్వీనర్ గుడిమల్ల సత్తయ్య మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల చిన్నలు.పెద్దలు అందరూ వచ్చిసభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కంకటిరవి, పిట్ల, మల్లేశం, ఎల్ఐసి గ్రామ శాఖ అధ్యక్షుడులు పిట్ల కృష్ణ, అనిల్, వినయ్, సచిన్, నర్సింలు, ఎల్లయ్య, హన్మంత్, రాజయ్య, మల్లేశం, ప్రేమ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**తొగుట నవంబర్24 (ప్రజా జ్యోతి ):** ఆపదలో అండగా నిలుస్తూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముందుకు సాగుతున్నారని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. సీఎం సహాయానిది ద్వారా మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన పాత్కుల మహిపాల్ కు రూ. 9000, మల్లవ్వ కు రూ. 15000 మంజూరు కాగా వారికి అందించారు. ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ భరోసా ఇస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు బండారు స్వామి గౌడ్, పిట్ల వెంకటయ్య, పులిగారి లక్ష్మణ్, ఈదుగాళ్ల పర్శరాములు, నాగయ్య, జహంగీర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదాలు: నిర్లక్ష్యం, అక్రమ నిర్మాణాలతో తీవ్ర ఇబ్బందులు

కీసర, నవంబర్ 24:(ప్రజా జ్యోతి)

కీసర నుండి నగరానికి వెళ్లే ప్రధాన రహదారిపై అక్రమ నిర్మాణాలు, సెట్‌బ్యాక్‌ల మినహాయింపులు, రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు నిత్యం చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తాజాగా, కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున మరో ప్రమాదం చోటుచేసుకుంది. పెళ్లి వేడుక నుంచి తిరిగి వస్తున్న స్విఫ్ట్ కారు, రాఘవేంద్ర హోటల్ ముందు ఆగి ఉన్న బ్రీజా కారును ఢీ కొట్టింది. టిఫిన్ చేసేందుకు ఆగిన బ్రీజా కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాద తీవ్రత తగ్గింది. అయితే, స్విఫ్ట్ కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. డ్రైవర్ నిద్రపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా గుర్తించారు.

రహదారులపై భద్రతా సమస్యలు:
హొటళ్లు, వైన్స్, దుకాణ సముదాయాలు



సెట్‌బ్యాక్ నిబంధనలను పాటించకపోవడం వల్ల రోడ్డు పక్కన పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వ్యాపారం నిర్వహించే వారిలో కొందరు కనీసం ట్రాఫిక్ నియంత్రణ కోసం ఒక వాచ్‌మన్‌ను కూడా నియమించకపోవడం పరిస్థితిని మరింత ఇబ్బందికరంగా మారుస్తోంది.



తగిన చర్యలు అవసరం:
సెట్‌బ్యాక్‌ల అమలు: అక్రమ నిర్మాణాలను తొలగించి, సెట్‌బ్యాక్ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలి.
ట్రాఫిక్ నియంత్రణ: రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ నియంత్రణతో పాటు ట్రాఫిక్ మానిటరింగ్ మెరుగుపర్చాలి.
ప్రజల అవగాహన: డ్రైవింగ్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలి.
వాచ్మన్ల నియామకం: హొటళ్లు ఇతర వ్యాపార సంస్థలు తమ ప్రాంగణాల వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం వాచ్‌మన్‌లను నియమించాలి.
ఈ ఘటన రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేస్తోంది. సంబంధిత శాఖలు పోలీస్,మున్సిపల్ అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ప్రమాదాలు తగ్గుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.మరి సంబందిత అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

## నిర్వహించిన తాడిబోయిన రామస్వామి

శేరిలింగంపల్లి,నవంబర్ 24 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో అవేటి మనోహర్ సురభి కళా మందిరంనందు మెడికవర్ హాస్పిటల్స్, చందానగర్ వారి సౌజన్యంతో సురభి కాలనీ వాసుల సంక్షేమ సంఘం వారి సహకారంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం గం. 9.00 ల నుండి మధ్యాహ్నం గం. 2.00 వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఎత్తు, బరువు,కంటి,దంత, రక్తపోటు, షుగర్, పల్స్, బీ. ఎం.డి (ఆర్థో, బోన్ మ్యారో డెన్సిటీ), ఈ.సీ.జీ. మొదలగు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ %ూ%. ఆదిత్య (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ నదీమ్ (డెంటల్), వాసన్ ఐ కేర్ నరేష్ గౌడ్ తదితరులు వైద్యసేవలు అందించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ...మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు.అని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం కావున,కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం,యోగ,ధ్యానము,నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్,పాలు,పాల ఉత్పత్తులు,చేపలు,గ్రుడ్లు,తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాల ని తెలిపారు.సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్,పొగాకు,పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల ని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే,అశ్రద్ధ చేయకుండా,వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు, సలహాలు పాటించి,ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల ని సూచించారు.మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాల ని తెలిపారు.ఈ వైద్య



శిబిరంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎస్ ఏ.చంద్రశేఖర్, ఎస్ ఏ. జయకృష్ణ, సి.వి.భాను,వి. జితేంద్ర, ఆర్. వెంకట్ రెడ్డి,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్,పాలం శ్రీను,అమ్మయ్య చౌదరి, విజయలక్ష్మి,ఎం ఎస్.రావు,సత్యవాణి హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ శిబిరంలో 120 మందికి వైద్యసేవలు అందించామని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు.

# వన భోజనాలతో ఐక్యత,స్నేహభావం పెంపొందుతాయి వి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):
కార్తీక మాస వనభోజనాలతో ఐక్యత,స్నేహభావం పెంపొందుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్పల్లి చిత్తారమ్మ



దేవాలయంలో ఏర్పాటుచేసిన కూకట్పల్లి కౌండిన్య సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక వనభోజనాల కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే చోట చేరి సామూహిక భోజనాలు చేయడం అభినందనీయమన్ని,కార్తీకమాస వన భోజనాలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు శేరిలింగంపల్లి కౌండిన్య సేవా సమితి అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్,నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,ఏకాంత్ గౌడ్,యాదగిరి గౌడ్,సుధాకర్ గౌడ్,కరుణాకర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,పుట్ట వినయ్ కుమార్ గౌడ్,హరినాథ్ గౌడ్,విష్ణు,మహిళా నాయకులు కల్పన ఏకాంత్ గౌడ్,శిరీష సత్తూర్ తదితరులు పాల్గొన్నారు.

# జనతా పార్టీ కార్యకర్త మృతి

## మృతిని కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య

కేశంపేట నవంబర్ 24 ప్రజా జ్యోతి

కేశంపేట మండల పరిధిలోని కోనాయపల్లి గ్రామానికి చెందిన చుక్క వెంకటేష్ గౌడ్ మరణించిన విషయం బిజెపి కార్యకర్తల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య



మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రొల్ల రఘు రాములు గౌడ్ మండల సభ్యత్వ నమోదు కార్యవర్గ సభ్యులు సోపరి నరసింహ మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ కుమ్మరి మహేష్ ఉపాధ్యక్షులు కంచుకోట నరసింహ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రంగు అంజయ్య సోప్పరి వెంకటేష్ నాగేష్ తోపాటు బిజెపి కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

- పెరిక సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల ఆత్మీయ సమ్మేళనం
- మంత్రి పొన్నం ప్రభాకర్..


పెరిక కులస్తుల కార్తీకమాస వనభోజన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఎం ఈ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కుల కుల కార్పొరేషన్ సాధకులు వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ సమావేశాలు కుల ఐక్యతకు ఎంతగానో ఉపయోగపడతాయి ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సర్వే చేబడుతుంది సర్వేలో పెరిక కుల బంధువులు అందరూ పాల్గొనాలి తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా ఈ కార్యక్రమం జరుగుతుంది అని అన్నారు ఎన్యుమరేటర్స్ రాకపోతే పిలిపించుకొని సర్వే నిర్వహించుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా వీరయ్య ను నియమించుకున్నం అని అన్నారు ప్రభుత్వం ఏర్పడగానే పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేసుకొని 50 కోట్లు కేటాయించుకున్నం అని అన్నారు యువత ఉపాధి అవకాశాలు



మెరుగుపరుచుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది . కుల గణన పూర్తి చేసుకొని మనమెంతో మనమంతా పెరిక కుల ఆర్థికంగా ,సామాజికంగా విద్యాపరంగా అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు విద్య కు ప్రాధాన్యత ఇవ్వండి రేపటి భవిష్యత్ కి పునాది వేయండి అని అన్నారు ముత్తినేని వీరయ్యలి . పెరిక కుల కార్పొరేషన్ సాధకులు, తెలంగాణ ప్రభుత్వ వికలాంగుల కో లిఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి కోరిక మేరకి పెరిక కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి,50 కోట్లు కేటాయించిన ఘన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఈ అంశం లో అత్యంత ముఖ్య పాత్ర పోషించిన ఆనాటి బీసీ డీక్లరేషన్ కమిటీ చైర్మన్ మరియు ప్రస్తుత బి సి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు, బీసీ ల ఆత్మ గౌరవ ప్రతీక, బిసిల ఆత్మ బంధువు పొన్నం ప్రభాకర్ అన్న కి పెరిక పుర గిరిక్షత్రియ కులం తరుపున ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే మన సమగ్ర కుల గణన ద్వారా మన లెక్క తే లబోతుంది దీనికి కారణం అయిన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు కి బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్న గారికి, రాష్ట్ర క్యాబినేట్ మంత్రులు కి టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుల పెద్దలు తో పాటు 4 వేల మందీ పెరిక కుల కుటుంబాలు .

# కేసరిగిరికి పోటెత్తిన భక్తులు

కీసర/నవంబర్/24(ప్రజా జ్యోతి)
తెలంగాణ సుప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాస ఆదివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాశీ పీఠం పీఠాదీశ్వరులు పరమ హంస పరివ్రజాకాచార్య శ్రీ శ్రీ శ్రీ శివనాగేంద్ర సరస్వతీ స్వామీజీ గారు స్వామివారిని దర్శించుకుని రామలింగేశ్వర స్వామి క్షేత్ర విశిష్టత గురించి అనుగ్రహ ప్రవచనం చేశారు. ఆలయ ప్రాంగణంలో కీసర నాట్యమండలి చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.



# ఆర్. కే. వై టీం ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ

## - పేదలకు అండగా అర్ కే వై టీమ్ సభ్యులు గణేష్ ముదిరాజ్

శేరిలింగంపల్లి, నవంబర్ 24)ప్రజాజ్యోతి):

ఆర్ కే టీం అధ్యక్షులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో నివసిస్తున్న నిరు పేదలకు చలి తీవ్రత నుండి రక్షించుకోవడానికి రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ప్రతి సంవత్సరం చలి తీవ్రత నుండి రక్షణ పొందడానికి, ఏ ఆసరా లేకుండా రైల్వే స్టేషన్ లలో,ఫూట్ పాత్ లై పడుకునే అబాగ్యులకు రగ్గుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు ధాత గణేష్ ముదిరాజ్ తెలిపారు. ఆర్ కే వై టీమ్ సభ్యులు ఎక్కడ, ఎవరికీ ఎలాంటి ఆపద సంభవించిన ముందుండి తమ వంతు సహాయ,సహకారాలు అందించడమే తమ లక్ష్యమని అయన తెలిపారు. వేసవికాలంలో చలివేంద్రాలు, వర్షాకాలంలో గొడుగులు,చలికాలంలో దుప్పట్లు పంపిణి చేస్తూ అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నారు.పార్టీలకతీతంగా, రాజకీయ కోణంలో కాకుండా సేవ చేయడంలో ముందుంటూ, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు.రాజకీయ కోణం లో కాకుండా సేవే మార్గంగా గణేష్ ముదిరాజ్ చేస్తున్న తీరు అభినందనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ అన్నారు. ప్రతీ ఒక్కరు అయన ను ఆదర్శంగా తీసుకోవాలని అభిప్రాయపడ్డాడు.అన్ని విధాలుగా గణేష్ కు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీం సభ్యులు బిజెపి పార్టీ



సీనియర్ కోంచ శివరాజ్,ముదిరాజ్, జె రాము నరేష్, హరి,రాహుల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాపు, మున్నూరు కాపు 4వ కార్తీక మాస వన భోజన మహోత్సవం

శేరిలింగంపల్లి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):
కార్తీక మాసం సంధర్భంగా కొండాపూర్ డివిజన్ కు చెందిన కాపు, మున్నూరు కాపు సంఘము వారి కుటుంబ సభ్యుల తో కలిసి కార్తీక మాస వనబోజన మహోత్సవంను కొండాపూర్ డివిజన్ పరిధిలోని



కొత్తగూడ 8వ బెటాలియన్ భిక్షపతి ఫంక్షన్ హాలులో 24వ తేది ఆదివారం రోజున ఘనంగా గానిర్వహించారు.మహిళలు,పిల్లలకి సరదాగా క్రీడలు, ఆటపాటల కార్యక్రమము తో విశేషంగా అలరించారు.అనంతరం వారికి బహుమతుల ను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కాపు నాయకులు, ప్రముఖ బిల్డర్, సంఘ సేవకులు మిర్యాల రాఘవరావు వారి తనయుడు ప్రీతంకుమార్ లు హాజరయ్యారు.వారిని సంఘం కార్యవర్గ సభ్యులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చం లను అందించారు.అనంతరం మిర్యాల రాఘవరావు కార్యక్రమంలో పాల్గొన్న కాపు, మున్నూరు సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ...ముఖ్యంగా కాపు, మున్నూరు కాపు వారు వారిపిల్లలకు మంచి విద్య ను అందించాలని ఒక్క విద్యతో ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందని కాబట్టి విద్యకి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి అని ఆయన అన్నారు. అలాగే సంఘం కి చెందిన కుటుంబ సభ్యులు సంఘటితంగా ఏర్పడి నేడు 4వ సంవత్సరం కాపు, మున్నూరు కాపు వన భోజన మహోత్సవం ను నిర్వహించడం సంతోషం గా ఉందని ఈ కార్యక్రమము దిగ్విజయంగా నడిపించిన సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆకుల లలిత మాజీ ఎమ్మెల్సీ,మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్ లతో పాటుగా కాపు,మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు కె.శివకుమార్, వెంకట రమణ చరణ్ నాయుడు,వసంత రావు, నాయుడు,ఎన్.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పటేల్, చంద్ర మౌళి,ఎలెం వెంకటేశ్వర్లు, మహిళా ప్రతినిధులు విజయలక్ష్మి, మాధవి, వాణి, దేవిక,శ్రీదేవి,సిరి,జ్యోతి,చంద్ర కళ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు డి జగదీష్
- సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శిగా అల్లి దేవేందర్ ఎన్నిక

చేవెళ్ల నవంబర్ 24(ప్రజా జ్యోతి):
డిసెంబర్ 11,12 తేదీలలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు జగదీష్ పిలుపునిచ్చాను. చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో సిపిఎం పార్టీ డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్త సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు డి జగదీష్ పాల్గొన్నారు. గత మహాసభ నుంచి ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. చేవెళ్ల డివిజన్ లో పార్టీ అభివృద్ధి గురించి పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాల గురించి వాటి పరిష్కారం గురించి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చర్చించారు. ఇల్లు ,ఇళ్ల స్థలాల పోరాటాలపైన కార్మికుల సమస్యలపైన ఈ సమావేశంలో చర్చించారు. రాబోయే రోజులలో పేద ప్రజల సమస్యలపై నిర్విరామంగా అనేక ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మహాసభలకు కార్మికులు కర్షకులు ప్రజా సంఘాల నాయకులు ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు. చేవెళ్ల డివిజన్ కమిటీ ఎన్నిక సిపిఎం చేవెళ్ల డివిజన్ కమిటీ కార్యదర్శిగా అల్లి దేవేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 8 మంది సభ్యులను డివిజన్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల డివిజన్ నాయకులు ప్రవీణ్ కుమార్, ప్రభుదాస్, బేగరి అరుణ్ కుమార్, ఎర్రవల్లి శ్రీనివాస్, స్వామి గౌడ్, బేగరి తేజ, పవన్ కుమార్ జంగయ్య, జుబేర్, మహేష్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



# అన్ని కులాలను గౌరవిస్తూ మన కుల అభివృద్ధికి కృషి చేయాలి వి.జగదీశ్వర్ గౌడ్

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది

శేరిలింగంపల్లి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):
గ్రేటర్ హైదరాబాద్ శాలివాహన (కుమ్మరి) సంఘం ఆధ్వర్యంలో బిహెచ్ఈఎల్ టౌన్షిప్ నందు ఏర్పాటు చేసిన కార్తిక వన భోజనం కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుమ్మరన్న కుండకు గౌడన్న కల్లుకు మధ్య ఎంతో అనుబంధం ఉందని గుర్తుచేశారు,అన్ని వెనుకబడిన కులాలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ వారిని తమ వంతు ప్రోత్సహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా తాము బీసీల హక్కుల సాధనకు సహకరిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు ఉరిటీ వెంకట్ రావు,ప్రసాద్,మన్నేపల్లి సాంబశివ రావు,సయ్యద్ గౌస్,అమరేందర్ రెడ్డి, రవీందర్, కృష్ణ,శివ,మహిళలు ఊరిటీ వసుంధర,పావని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1997-98 సంవత్సరం

శంకర్ పల్లి 24 నవంబర్ (ప్రజా జ్యోతి) శంకర్పల్లి మండల పరిధిలోని టంగటూరు గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1997-98 సంవత్సరం ఎంపిపీ ఎస్ టంగుటూరు పాఠశాలలో7 తరగతి చదివిన విద్యార్థులు 26 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత టంగుటూరు గ్రామంలో కలుసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కీర్తిశేషులు నారాయణ సార్ గారిని స్మరించుకుంటూ ఉపాధ్యాయులు పాండు సార్ మల్లారెడ్డి సార్ శ్రీనివాస్ రెడ్డి సార్ గుండాలరావు సార్ సురేందర్ సార్ విట్టల్ సార్ పాల్గొని విద్యార్థులతో తమకున్న అనుబంధాన్ని ఆత్మీయతను పంచుకోవడం జరిగింది.



# కక్షిదారులకు ఇ-సేవా కేంద్రం ద్వారా డిజిటల్ సేవలు

## జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

సుల్తానాబాద్ నవంబర్ 24(ప్రజా జ్యోతి) కక్షిదారులకు డిజిటల్ రూపంలో సేవలు





అందించేందుకు ఇ-సేవా కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. సుల్తానాబాద్ కోర్టులో ఏర్పాటుచేసిన ఇ-సేవా కేంద్రాన్ని ఆదివారం జడ్జి గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే తెలంగాణలో నేడు వర్చువల్ విధానం ద్వారా 65 కోర్టులో ఇ- సేవా కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. కేసు స్థితిగతులు, తదుపరి విచారణ తేదీ, సంబంధిత విచారణలు స్వీకరించడం, సర్టిఫైడ్ కాపీల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం, ట్రాఫిక్ చలాన్లు జరిమానాలు ఆన్లైన్లో చెల్లించడం, ఇ-ములఖాత్ అపాయింట్మెంట్ ద్వారా జైల్లో ఉన్న బంధువులను కలవడానికి సహాయపడడం లాంటి పలు సేవలను ఇ- సేవా కేంద్రం ద్వారా కక్షిదారులకు డిజిటల్ రూపంలో సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపి దూడం ఆంజనేయులు, ఎస్ఐ శ్రవణ్ కుమార్, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, అకారపు సరోత్తం రెడ్డి, వోడ్నాల రవీందర్, బోయిని భూమయ్య, పెగడ శ్యాంసుందర్, సామల రాజేంద్రప్రసాద్, మల్యాల కరుణాకర్, రుద్రారపు నర్సయ్య, వడ్లకొండ రవికిరణ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా

చొప్పదండి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి): రామడుగు మండలం వెంకట్రావు పల్లి లో



సీతారాముల స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగానిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు చొ ప్పదండి సాయి మహిళా సేవా సమితి సభ్యులు కార్యక్రమానికి హాజరై హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఆలయ కమిటీ తీర్ధ ప్రసాదాలు అందజేసి సేవా సమితిని అభినందించారు. సమితి సభ్యులు దండే లావణ్య, దూస లావణ్య ఆరధ, బ్రాహ్మణపల్లి లత, కొంజర్ల లీలారాణి పాల్గొన్నారు.

# రుక్మపూర్ సైనిక పాఠశాలలో ఎన్ సి సి దినోత్సవం

చొప్పదండి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో ఆదివారం ఎన్ సి సి దినోత్సవం



నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కెసి రావు, ప్రిన్సిపల్ శ్రీకాళహస్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎన్సిసి ద్వారా దేశభక్తి, క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. ఎన్సిసి కేర్ టేకర్ చిరంజీవి అవగాహన సదస్సు, స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలను శుభ్రం చేయించారు. జెవిపి ప్రమోద్ రాజు, లైబ్రేరియన్ సుధాకర్ రెడ్డి, నాగమణి, శ్రీధర్, సతీష్ పాల్గొన్నారు.

# ప్రతిమ హాస్పటల్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

కరీంనగర్ టౌన్, నవంబర్ 24,ప్రజాజ్యోతి,
కరీంనగర్ నగునూరు ప్రతిమ హాస్పటిల్ ఆద్వర్యంలో మంకమ్మతోటలోని ప్రతిమా అర్బన్ హెల్త్ సెంటర్ లో ఆదివారం ఉచిత సూపర్ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ప్రతిమ హస్పిటల్ రిజిస్ట్రార్ అండ్ అడ్మినిస్ట్రేటర్ ప్రసాద్ రావు,14 డివిజన్ కార్పొరేటర్ మహేశ్,34 డివిజన్ కౌన్సిలర్ బర్కత్‌హాజరయ్యారు,ఈ సందర్భంగా హస్పిటల్ రిజిస్ట్రార్ అండ్ అడ్మినిస్ట్రేటర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో బిపి,షుగర్,



థైరాయిడ్ సమస్యలు,గుండె సంబధిత వ్యాధులు కీళ్ల నొప్పుల సమస్యలు,కడుపు ఉబ్బరం, లివర్ సంబధిత వ్యాధులు,శ్వాస వ్యాధులు,జ్వరం , సాధారణ జబ్బులు,కంటి సమస్యలు,స్త్రీలకు సంబందించిన వ్యాధులు,పిల్లల వ్యాధులకు దాదాపు 563 మందికి ఉచితముగా వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు,వైద్య పరీక్షలు అవసరం అయిన వారికి కరీంనగర్ నగునూర్ ప్రతిమ హాస్పటిల్ కి రీఫర్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.రఘునాథ రావు,ప్రతిమ హస్పిటల్ డాక్టర్ల బృందం ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన వజ్రోత్సవాలలో సాంస్కృతిక సారధి ప్రదర్శన

చొప్పదండి ,నవంబర్ 24 ( ప్రజా జ్యోతి):
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ఏడాది



కాలంలో చేసినటువంటి సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు పాటల రూపంలో వివరిస్తూ సాంస్కృతిక సారధి కళాకారులు ఆదివారం పలు ప్రదర్శనలు ఇచ్చారు. 6 గ్యారంటీల అమలు పై జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బిఎస్ఎన్ఎల్,తపాల కేంద్రాల ప్రధాన కూడల్లలో, గుంటూరు పల్లి చెల్మెడ ఆస్పత్రి కమాన్ వద్ద పాటలు పాడుతూ సంక్షేమ పథకాల గురించి వివరించారు. రైతు రుణమాఫీ, గృహజ్యోతి ఉచిత కరెంటు,గృహలక్ష్మి సబ్సిడీ ద్వారా గ్యాస్,మహాలక్ష్మి పథక%శీ% ఉచిత బస్సు ప్రయాణం,50 వేలకు పైగా ఉద్యోగాలు కల్పన, రెసిడెన్షియల్ స్కూల్లో మెరుగుపరచడం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం తదితర పథకాలపై పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు దుర్గ%శీ% మురళి,ఓల్లాల వాణి,పొద్దుపోడుపు శంకర్, కైరి తిరుపతిగౌడ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి,సోనీపటేల్,పంతంగి అర్చన,చిలుమలరాదా,గసిక%శీ%టి సంధ్య,కంసాని ఉదయ,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

## డిసెంబర్1న మాలకులస్థులు తరలిరండీ

జమ్మికుంట, నవంబర్24,ప్రజాజ్యోతి :
హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో డిసెంబరు ఒకటిన నిర్వహించే మాలల సింహగర్జన పోస్టర్ ని జమ్మికుంట



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు..ఈ కార్యక్రమానికి మాలల సింహ గర్జన సభ స్టేట్ కో చైర్మన్ తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ నాయకులు మాదాసు రాహుల్ రావు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లోని మాలలు అందరూ ప్రతి ఇంటి నుంచి కదిలి డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు.. గత 30 ఏళ్లుగా మాలలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ ,తెలంగాణ రాష్ట్రంలోని మాలలు అతి తక్కువ జనాభా ఉన్నారని చేస్తున్న ప్రచారాన్ని అబద్ధమని నిరూపిస్తూ మాల, మాల అనుబంద కులాల సభ్యులందరూ హైదరాబాద్ పట్టణంలో మాలజన జాతరను తలపించేలా హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధనం చేస్తూ మాలల ఐక్యతను 30 లక్షల జనాభాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చూపిస్తూ తగిన విధంగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.. అనంతరం శీలం రాజు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలు అందరూ ప్రతి ఇంటి నుంచి సద్ది కట్టుకొని రావాల్సిన అవసరం ఉందని అలాగే తెలంగాణ రాష్ట్రంలో మాలల సంఖ్యను తక్కువ చూపించే కుట్ర జరుగుతుందని వందమంది ఉన్న మాలలను పదిమంది ఉన్నారని చూపించే ప్రయత్నం చేస్తున్న వాళ్లకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం మన మీద ఉందని తెలియజేయడం జరిగింది..కోడిగూటి మొగిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులందరూ ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలను అందించి ఈ సభను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని కోరడం జరిగింది.. గూడపు సారంగపాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాలలందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సామాజిక ఆర్థిక రాజకీయ విషయాలలో ఐక్యత చూపించి అభివృద్ధి చెందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్లు కోడం సుధాకర్, ఎలబద్రి రాజమౌళి, తలగంప రాములు, పానుగంటి యాదగిరి, న్యాత ఆనంద్ ,మాదాసు మొగిలి , జాన్ వెస్లీ , రామ్ రాజబాబు,సుంకరి శ్రీనివాస్, ఎడ్ల రమేష్, కర్నె నర్సయ్య, భోగం చిరంజీవి, తాడం దిలీప్, నరేందర్, ఎలబద్రి సమ్మయ్య, పోతుల ఎల్లయ్య హుజురాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాల నుంచి మాల సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# ఖనిలో కాంగ్రెస్ పార్టీ సంబురాలు

గోదావరిఖని , నవంబర్ 24 (ప్రజాజ్యోతి):
రామగుండంలోనర్సింగ్ కళాశాలకు రూ.26కోట్లు మంజూరు చేసి 60సీట్లతో అనుమతి లభించడం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



హర్షం వెలిబుచ్చాయి.ఆదివారం గోదావరిఖనిలో పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ,దాని అనుబంధ సంఘాల కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక ప్రధాన చౌరస్తాలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,వైద్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం రామగుండం నగర మేయర్ బంగి అనీల్ కుమార్,పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్,ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,టీపీసీసీ సెక్రటరీ కాల్వ లింగస్వామి మాట్లాడుతూ రామగుండం ప్రాంతం అభివృద్ధే లక్ష్యంగా,ప్రజా శ్రేయస్సునే లక్ష్యంగా నిరంతరం పని చేస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌పై బురద జల్లే ప్రయత్నం చేయడంసరికాదన్నారు.బీఆర్ఎస్ పాలనలో కేజీ టు పీజీ విద్య అని ప్రజలను మోసం చేశారని,అసత్య ప్రకటనలు చేసి కాలయాపన చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి తద్వారా ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.నర్సింగ్ కళాశాల ఇంటిగ్రేటెడ్ కళాశాలలను జీఓ నెం.183 ఇంటిగ్రేటెడ్ స్కూల్ జీఓ నెం.ఆర్‌టీ 223,జీఓ ఆర్‌టీ నెం.190 ఎస్ఈ(ట్రెజరీ) డిపార్ట్‌మెంట్ మంజూరు కావడం హర్షనీయమన్నారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చొప్పదండి ,నవంబర్ 24 (ప్రజా జ్యోతి): ఇటీవల చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన కట్టెకోల లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ్య



దాతలు సాయం అందించారు. గూడ్స్ ఆటో డ్రైవర్ యూనియన్ 5000 రూపాయలు, బియ్యం ఇవ్వగా మాజీ ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్ 1000 రూపాయల నగదు 50 కిలోల బియ్యం సాయంగా అందించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇవ్వడం పట్ల తారా లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.

# చొప్పదండి కళాకారులకు సన్మానం

చొప్పదండి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి): రామడుగు మండలం వెంకట్రావుపల్లి రామాలయంలో చొప్పదండి కళాకారులకు హంపి పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్యస్వామి సన్మానం చేశారు. శ్రీరామ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు చొప్పదండి హనుమాన్ భజన మండలి, జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు హాజరయ్యారు. హనుమాన్ చాలీసా పారాయణం చేసి భజనలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య, డోలక్ రాజు, బత్తుల రవిలను విద్యారణ్యస్వామి సన్మానించారు. సేవాదళ్ సభ్యులు దండే రమాదేవి, పెంతికల రమ, గుర్రం జయప్రద, విజయలను ఆశీర్వదించి సత్కరించారు.

# అసిస్టెంట్ యోగా టీచర్ గా పతాంజలి సర్టిఫికెట్ అందుకున్న డాక్టర్ బొల్లి ఐలయ్య

చిగురుమామిడి నవంబర్ 24(ప్రజాజ్యోతి):
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన బొల్లి ఐలయ్య కరీంనగర్ పట్టణంలో యోగా ట్రైనింగ్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ముత్యాల



రమేష్ దగ్గర కొన్ని సంవత్సరాల నుండి డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్,బొల్లి అఖిల, బొల్లి విష్ణువర్ధన్ లు యోగ ప్రాక్టీస్ చేస్తున్న వీరికి యోగ టీచర్ గా పతాంజలి సర్టిఫికెట్ ను కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు.చిగురుమామిడి మండలానికి చెందిన వీరి ముగ్గురు కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ చేతుల మీదుగా యోగా టీచర్స్ గా నియామక పత్రం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో భారత్ స్వాబీమాన్ ముఖ్య సంరక్షకుడు డివి రావు,కొండ లక్ష్మణ్,మధు,మనోజ్,అరుణ్ జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

**ప్రణవ్ సహకారంతో రెనె హాస్పటల్ ఆధ్వర్యంలో వైద్య సేవలు.**

హుజురాబాద్, నవంబర్24,ప్రజాజ్యోతి:
హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉ



చిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు..చెల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ సహకారంతో రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా పేద ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభిస్తుందని,సమాజంలో మంచిని మానవీయకోణంలో చూడడం ముఖ్యమని లాభార్జన లేకుండా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని,ఇలాంటి వైద్య శిబిరాలు హుజురాబాద్ లో మరిన్ని నిర్వహించాలని నిర్వాహకులను కోరారు.ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి కృష్ణారెడ్డి,నేరెళ్ల మహేందర్ గౌడ్,దేశిని కోఠి,పొనగంటి మల్లయ్య,తిప్పారపు సంపత్,పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సమ్మెట సంపత్,లంకదాసరి లావణ్య,పుష్పలత,రాధ,అరవింద్,తరుణ్, వెంకటేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి యువత ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

కోరుట్ల నవంబర్ 24 ప్రజాజ్యోతి
కోరుట్ల పట్టణంలోని పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘంలోపద్మశాలి యువత ఆధ్వర్యంలో మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమయ్యింది. ముఖ్య అతిథిగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ నీలం శ్రీనివాస్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా డాక్టర్ నీలం శ్రీనివాస్ మాట్లాడుతూ చలికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధుల నుండి కాపాడుకోవాలని, డెంగ్యూ, చికెన్ గున్యా బారిన పడకుండా దోమలు నివసించే నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
చలికాలంలో దమ్ము, దగ్గు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు అవసరమయ్యే ఉచిత వైద్య శిబిరం యువత ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు.
మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మిట్టపల్లి రాజేష్ మాట్లాడుతూ ఇప్పుడు అంతా వైరల్ జ్వరాల సీజన్ నడుస్తుందని, పది సంవత్సరాల లోపు పిల్లలు జ్వరాల బారినపడకుండా ద్రవ పదార్థాలు,సి.విటమిన్లు ఎక్కువ ఉండే ఆహారం తీసుకోవాలన్నారు.
చలికాలంలో చిన్నపిల్లలు జలుబు, దగ్గు బారిన పడే



అవకాశం ఎక్కువ ఉంటుందని, చిన్నపిల్లలకు వెచ్చటి దుస్తులు ధరించాలని, ఇంట్లో గదుల టెంపరేచర్ కూడా వెచ్చగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ మధు శ్రీలు మాట్లాడుతూ ఇలాంటి పెద్ద శిబిరాల్లో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని, యువత ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని కొనియాడారు. శిబిరంలో సుమారు 500 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు, రక్త పరీక్షలు, తదితర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు యువత ఆద్యక్షుడు జక్కుల ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్, జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, పెండెం గణేష్, పోపా అధ్యక్షులు అందే శివప్రసాద్, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్, నాయకులు గడ్డం మధు, యువత కార్యవర్గం బండి సురేష్, చింతగింది ప్రేమ్, రాడం మహేందర్, రుద్ర విగ్నేష్, కటకం శివకుమార్, గాజెంగి మనీష్, పద్మశాలి సంఘం కార్యవర్గం బండ్ల రవికుమార్, గోసికొండ కుమారస్వామి, అందే రాజ్ కుమార్, రుద్ర సురేష్, పడాల గణేష్, ఎక్కలి దేవి రామచంద్రం, నల్ల ప్రశాంత్, దైవశెట్టి వంగరి గణేష్, అల్లే లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి నవోదయ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన..

బూర్గంపాడు నవంబర్ 24 (ప్రజా జ్యోతి):
బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలంలో నిర్వహించిన నవోదయ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది.భద్రాద్రి జిల్లాలోని మణుగూరు చర్ల పాల్వంచ,భద్రాచలం ప్రాంతాల నుండి వివిధ పాఠశాలల్లో ఐదవ తరగతి



చదువుతున్న విద్యార్థులు దాదాపు 60 మందికి పైగా పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా నవోదయ కోచింగ్ చైర్మన్ డా:బిఎన్ఆర్ మాట్లాడుతూ ఈ పరీక్షలో ఫస్ట్ సెకండ్ ర్యాంకులను సాధించిన వారికి కోచింగ్ ఉచితం గా ఇవ్వనున్నట్లు తెలియజేసారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో చదువుకునే విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించి వారిలో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ నవోదయ మోడల్ పరీక్షను నిర్వహించామన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు.ఈ మోడల్ పరీక్ష ఫలితాలను ఈ నెల 28న గురువారం తెలియజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నవోదయ కోచింగ్ చైర్మన్ డా:బిఎన్ఆర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ గెలుపు పట్ల సంబురాలు

ఇల్లందు, నవంబర్ 24, ప్రజాజ్యోతి:
కేరళ రాష్ట్రంలోని వయానాడ్ పార్లమెంట్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ 4,08036 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడం పట్ల ఆదివారం ఇల్లందు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ పార్టీ శ్రేణులకు స్వీట్స్ తినిపించారు. ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సోదరుడు రాహుల్ గాంధీ కంటే ప్రియాంక గాంధీ ఎక్కువ మెజారిటీ సాధించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా పార్టీని బలోపేతం చేసి 2028లో సంవత్సరంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడం కోసం కీలక పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రియాంక గాంధీ కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వారి అడుగుజాడల్లో కాంగ్రెస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, సుదర్శన్ కోరి, హరికృష్ణ, సైదా మియా, కమల్ కోరి, శంకర్, రామగిరి పరమేష్, గాలిపల్లి స్వరూప, చెంచమ్మ, మడుగు వెంకటలక్ష్మి, బాదావత్ సరోజ, అనిత, కమలమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కు గెలుపే లక్ష్యంగా పనిచేయండి....మట్టా.

### కలిసికట్టుగా ఉండండి... విజయం సాధించండి. ముఖ్య కార్యకర్తలు సమావేశంలో మట్టా.

సత్తుపల్లి నవంబర్24 ప్రజా జ్యోతి.
స్థానిక సంస్థల ఎన్నికలకు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శనివారం రాత్రి



కాంగ్రెస్ కార్యాలయంలో వేంసూర్ మండల ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అందరూ కలిసికట్టుగా ఉండి, విజయాన్ని సాధించాలని, గ్రామాల్లో అభివృద్ధి ఏమైనా లోటు పాట్లు లేకుండా చూడాలన్నారు. సమస్యలు లేకుండా అభివృద్ధికి ఆటంకం కలక్కుండా చూడాలని,మంత్రుల అండదండలు ఉన్నాయని, ఎక్కడ రాజీ పడకుండా, స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు మనదే కావాలని,ముఖ్య అనుచరులకు సూచించారు. మండలాల్లో గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉన్న గ్రామ నాయకులు అయినా కలవండి,లేదంటే నేరుగా నాతోనైనా చెప్పండి అన్నారు. లక్ష్యం స్థానిక ఎన్నికలు నిలబడ్డ వ్యక్తి కచ్చితంగా గెలిచి తీరాల్సిందే,అనేవిధంగా మీ పనులు సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి, సోమిరెడ్డి,గడిపర్తి శ్రీనివాసరావు,కుక్క పల్లి శ్రీను,ఫైజుద్దీన్,అట్లూరి సత్యనారాయణరెడ్డి, ఫక్రుద్దీన్,రాఘవరెడ్డి,వేము రమేష్,వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న సింగరేణి సంస్థ

ఇల్లందు, నవంబర్ 24, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థలో క్రీడలు, క్రీడాకారులకు యాజమాన్యం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ అన్నారు. 2024-25 వార్షిక సంవత్సరంలో వర్క్





పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వార్షికోత్సవాన్ని స్థానిక వైసిఓఎ క్లబ్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ 24 ఏరియాలోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో క్రీడాకారులకు అన్ని ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుడ్యానికి ఎంతగానో దోహద పడుతాయని పేర్కొన్నారు.
ప్రస్తుత కాలానికి అనుగుణంగా ప్రతి ఉద్యోగి తనకు వెసులుబాటు ఉన్న సమయంలో ఖచ్చితంగా రోజుకు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని, అదేవిధంగా సంక్షేమంలో భాగంగా స్థానిక 24 ఏరియా, జెకె కాలనీ గ్రౌండ్ లలో వాకింగ్ ట్రాక్ లు, సెంట్రల్ లైటింగ్, ఓపెన్ జిమ్ లు, పార్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇటు ఉత్పత్తితో పాటు ఉద్యోగుల సంక్షేమంలో సింగరేణి సంస్థ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని, కార్మికుల సంక్షేమంలో కీలకపాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. అలాగే సింగరేణి సంస్థ మహిళా ఉద్యోగులకు కూడా క్రీడలలో అధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారు విధులలోనే కాకుండా క్రీడలలో ప్రతిభ చాటారని ఆకాంక్షించారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఈనెలలో పదవి విరమణ చేయనున్న ఏరియా జియంను క్రీడాకారులు ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. సాయి స్వరూప్, గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య భక్తులకు పూజల రూపంలో మరింత చేరువ

### టికెట్ ధర రూ.100 నుంచి రూ.5 వేలు

భద్రాచలం టౌన్, నవంబర్ 24,(ప్రజాజ్యోతి )
భద్రాద్రి రామయ్య భక్తులకు పూజల రూపంలో చేరువ కానున్నాడు. ఆ దశరథ తనయుడిని సేవించుకునేందుకు అనేక పూజలు అందుబా టులోకి ఉన్నాయి. ఎంతో భక్తి ప్రదాయకమైన వేదాశీర్వచనం, తులాభార సేవలను నిర్వహించాలని సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్ణయించి ఆచరణలోకి తెచ్చింది .

**స్వామి వారి పూజల వివరాలు, వేద ఆశీర్వచనం:**
దర్శనం అనంతరం బేడా మండపంలో దంపతులు లేదా ఒకరికి ఈ సేవ చేస్తారు. టికెట్ ధర రూ.500, ఉదయం 9.30, 10, 11 గంటలకు స్లాట్స్ కేటాయించారు. ఈ సేవ చేయించుకున్న భక్తులకు ఆశీర్వచనంతో పాటు కండువా, జాకెట్ పీసు, రెండు చిన్న లడ్డూలు దేవస్థానం అర్చకులు ఇస్తారు.

**తులసిమాల అలంకరణ:**
ప్రతి శనివారం మాత్రమే ఈ సేవ ఉంటుంది. దంపతులు లేదా ఒకరు ఉదయం 7 గంటలకు చేయించుకోవచ్చు. రూ.1000 టికెట్ ధర. సేవ చేయించుకునే వారి శిరస్సుపై తులసిమాలలు ఉంచి ఆలయ ప్రదక్షిణ చేయించి అంతరాలయంలో మూలవరులకు వారి సమక్షంలో ఆ తులసిమాలలతో అలంకరణ చేస్తారు. ఈ సందర్భంగా సేవ చేయించుకునేవారికి, శేష వస్త్రాలతో పాటు స్వామివారి ప్రసాదం రామకోటి పుస్తకం అందిస్తారు.

**ఉదయాస్తమాన సేవ:**
ఒక రోజులో ఆలయంలో జరిగే అన్ని సేవల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా దంప తులకు ఈ సేవ కింద అనుమతి ఇస్తారు. టికెట్ ధర రూ.5 వేలు. సుప్రభాతం, అభిషేకం, అంతరా లయ అర్చన, శ్రీలక్ష్మీతాయారు అమ్మవారి అర్చన, ఆంజనేయస్వామివారి అర్చన, నిత్య కల్యాణం, వేదాశీర్వచనంలో సచిత్ర రామాయణ పుస్తకం, ముత్యాల తలంబ్రాలు, అన్నదానం, దర్బారుసేవ, పవళింపు (ఏకాంత సేవ) ఇలా 11 రకాల సేవల్లో భక్తులు పాల్గొనవచ్చు.

**శ్రీరామనవమి ముత్యాల సమర్పణ:**
శ్రీరామనవమి సీతారాముల కల్యాణానికి రూ.10 వేలు కట్టి భక్తులు ముత్యాల తలంబ్రాలు సమర్పించవచ్చు. శ్రీరామనవమి రోజున కల్యాణ సెక్టారులో ఇద్దరికి టికెట్లను ఇస్తారు. కల్యాణ వస్త్రాలు, ప్రసా దాలు, 108 ముత్యాలతో కూడిన తలంబ్రాలు అందిస్తారు.



**నిత్య పూల అలంకరణ సేవః**
సోమవారం నుంచి శనివారం వరకు ఏదైనా ఒక రోజు స్వామివారికి, ఉపాలయాలకు అవసరమైన పూలదండలు అలం కరణ చేసే ఈ సేవకు టికెట్ ధర రూ. 5 వేలు. ఈ సేవ చేయించుకున్న భక్తులకు కందువ, జాకెట్ పీసు, రెండు లడ్డూలు, అంతరాలయ అర్చన, అన్న ప్రసాదం కల్పిస్తారు.

**తులాభారం:**
ప్రతిరోజు ఉదయం7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట, మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తులు వారికి ఇష్టమైనది. వారి బరువుకు అనుగుణం గా స్వామికి సమర్పించుకోవచ్చు. టికెట్ ధర రూ.100.
రానున్న రోజుల్లో దాతల సహకారంతో మరిన్ని సేవలు అందుబాటులో తెచ్చే విధంగా ప్రణాళికల రూపొందించామని ఆలయ ఈవో ఎల్. రమాదేవి అన్నారు

## మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

ఇల్లందు, నవంబర్ 24, ప్రజాజ్యోతి:
మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని మున్నూరు కాపు సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఆదివారం ఇల్లందు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో మున్నూరు కాపులు కీలక పాత్ర వహించాలన్నారు. గత ప్రభుత్వంలో మున్నూరు కాపు కులస్తులకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఎలాంటి గుర్తింపు లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 54 బీసీలలో 22 శాతం మున్నూరు కాపులే ఉన్నారని, కానీ రాజకీయంగా ఎలాంటి పదవులు అనుభవించడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో మున్నూరు కాపు కులమని, 098 కోడ్ రాపించాలని సూచించారు. రానున్న రోజుల్లో మహిళలకు మరింత రాజకీయ ప్రాధాన్యత పెరిగే అవకాశం ఉందని, మున్నూరు కాపు మహిళలు అగ్ర భాగాన ఉండాలని ఆకాంక్షించారు. త్వరలో మహిళా రిజర్వేషన్ బిల్ అమలు అవుతుందని, రాష్టంలో అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉన్నందున మహిళలకు అన్ని రకాల పదవులు వస్తాయని పేర్కొన్నారు. మున్నూరు కాపు కులస్తులకు ఎలాంటి అవసరం ఉన్న ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. మున్నూరు కాపు భవనం కోసం 1 ఎకరం స్థలాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చిన మున్నూరు కాపు పట్టణ అధ్యక్షుడు పింగళి నరేష్ ను అభినందించారు. మున్నూరు కాపు భవనం కోసం తన యంపి నిధుల నుంచి రూ. 10 లక్షలు కేటాయిస్తానని



తెలిపారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను గజమాలతో ఘనంగా సన్మానించారు. చిన్నారులు, మహిళలు, యువతుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, ఖమ్మం మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, మున్నూరు కాపు సంఘ గౌరవ అధ్యక్షుడు దిండిగల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు పింగళి నరేష్, కోశాధికారి ఆకుల చందర్ రావు, మున్నూరు కాపు కులస్తులు పాల్గొన్నారు.

## యాచకులకు దానం చేస్తే దేవుళ్లకు చేసినట్లే..

### ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న.. అన్నదానం నిరంతరం కొనసాగుతోంది.. పెరుగు ప్రసాద్..

తల్లాడ, నవంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):
ఆకలి కోసం అలమటించే పేదలకు, యాచకులకు దానం చేస్తే దేవుళ్లకు చేసినట్లేనని ఖమ్మం జిల్లా తల్లాడ మండలం



మంగాపురం అడ్డరోడ్డులోని ఆంటోనీ స్టూడియో అధినేత పెరుగు ప్రసాద్ యాదవ్ అన్నారు. ప్రతివారం అన్నదానంలో భాగంగా శనివారం రాత్రి జిల్లాలో రోడ్ల వెంట, దేవాలయాల వద్ద ఉన్న యాచకులకు ఆయన భోజనం ప్యాకెట్, వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని వెల్లడించారు. సమాజంలో అన్నదానానికి మించిన దానం మరొకటి లేదన్నారు. జిల్లాలో ఎంతోమంది కూడు లేక రోడ్ల వెంట యాచకులుగా జీవిస్తున్నారని, అటువంటివారిని ప్రతి ఒక్కరు ఆదుకోవాలని సూచించారు. ప్రతి శనివారం ఈ కార్యక్రమం చేయటంతో మనస్సు ఎంతో ప్రశాంతంగా గొప్ప అనుభూతి కలుగుతుందని వెల్లడించారు. మనం దానం చేసేటప్పుడు వారి నుంచి వచ్చే ఆప్యాయత, అనురాగం తన మనసును ఎంతగానో కలచి వేస్తుందన్నారు. తాను సంపాదించిన దాంట్లో కొంత పేదలకు దానం చేస్తానని ఈ సందర్భంగా పెరుగు ప్రసాద్ తెలిపారు.

## నగరంలో 49 డివిజన్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఆదివారం ఖమ్మం నగరంలోని 49 డివిజన్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు సందర్శించి డివిజన్లోని ప్రతి అభిమాని ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించుకోవాలని తద్వారా రెండు సంవత్సరాల పాటు వంద రూపాయలతో



ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గం అడహకు కమిటీ సభ్యులు వద్దె%శీ%.విజయ్ పార్లమెంటు నాయకులు గుత్తా సీతయ్య డివిజన్ నాయకులు మునగపాటి సంపత్,బాలకృష్ణ తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందం శబరిమల యాత్ర

మధిర ఆర్సి ప్రజా జ్యోతి
వైభవంగా అయ్యప్పలు ఇరుముడి కార్యక్రమం 41 రోజులు దీక్షలు చేపట్టిన మాలదారులు శబరిమలైలోని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానమునకు వెళ్ళుటకు ఆదివారం స్థానిక లడక్ బజారులోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం నందు అత్యంత వైభవముగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందం నేతృత్వంలో చెరుపల్లి శ్రీధర్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఇరుముడి



కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్పస్వామి దీక్షాపరులకు పూలమాలలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శబరిమలై బయలుదేరిన అయ్యప్ప మాలదారుల ఇరుముడి కార్యక్రమంలో బంధుమిత్రులతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. అయ్యప్ప ఆలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమలైలోని అయ్యప్ప స్వామి దర్శనం చేసుకునేందుకు దేవాలయం వద్ద నుండి బయలుదేరిన అయ్యప్పలు రైల్వే స్టేషన్ వరకు తాళాలతో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.

## రాఘవరావు కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) కొమరగిరి రాఘవరావు తండ్రి కొమరగిరి రంగారావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

## తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యునిగా ఎన్నికైన జన్ను భద్రయ్య

మధిర ఆర్సి ప్రజా జ్యోతి :
తెలంగాణ పబ్లిక్ ప్రాసెక్యూటీర్ల అసోసియేషన్ తరుపున జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి మధిర లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసీక్యూటర్ గా విధులు నిర్వహిస్తున్న జన్ను భద్రయ్య కార్యనిర్వాహక సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను బి .కృష్ణ మోహన్ (డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసీక్యూషన్ ఖమ్మం), సహచర ప్రాసీక్యూటర్స్, న్యాయవాదులు మరియు మిత్రులు అభినందనలు తెలియజేశారు.



